# సూర్య

చిత్తూరు జిల్లా | తిరుపతి జిల్లా

గురువారం | 18 జనవరి 2024 | పేజీలు 8


శ్రీవారి మెట్టు వద్ద నిర్వహించిన శ్రీరామ కథా జ్ఞాన యాగ మహోత్సవంలో

# టీటీడీ చైర్మన్ భూమన

**- శ్రీ భక్తాంజనేయ స్వామి వారిని దర్శించుకున్న భూమన కరుణాకర రెడ్డి**



**చంద్రగిరి, మేజర్ న్యూస్:** శ్రీవారి మెట్టు శ్రీభక్తాంజనేయ స్వామి వారి ఆలయం వద్ద నిర్వహిస్తున్న శ్రీరామ్ కథా జ్ఞాన యాగ మహోత్సవంలో టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర రెడ్డి పాల్గొన్నారు. ఇందులో భాగంగా బుధవారం ఉదయం శ్రీ భక్తాంజనేయ స్వామి వారిని దర్శించుని, పూర్ణాహుతి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భూమన కరుణాకర రెడ్డికి నిర్వాహకులు సంప్రదాయబద్ధంగా తలపాగా ధరింపజేసి, ఆహ్వానం పలికారు. దర్శన ఏర్పాట్లు చేపట్టారు. అర్చకులు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## గుంటప్ప తిరునాళ్లులో పోటెత్తిన భక్తజనం





**- పులిగుండు పైకెక్కి ప్రకృతిని ఆహ్వాదిస్తున్న ప్రకృతి ప్రేమికులు**

**- పులి గుంటిశ్వరుడుని దర్శించుకున్న వేలాది మంది భక్తులు**

**- శేష వాహనంపై పార్వతి దేవి సమేత పులిగుంటిస్వరుడు గిరి ప్రదక్షణ**

**పెనుమూరు, మేజర్ న్యూస్:** సంక్రాంతి పండుగ వేడుకల్లో భాగంగా గుంటప్ప తిరునాళ్లు బుధవారం వైభవంగా నిర్వహించారు. ఈ కొండ చెట్టు తిరణాలకు జిల్లా నలుమూలల నుండే కాకుండా, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల నుండి కూడా ఈ గుంటప్ప తిరునాళ్లు విచ్చేశారు. దీనిలో భాగంగా సంక్రాంతి పండుగ చివరి రోజైన పులిగుండు వద్ద పులిగుంటిశ్వర స్వామికి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం ఆనవాయితీ గావస్తూ ఉంది. దీంతో పులిగుండు పరిసర ప్రాంతాల్లోని గ్రామ ప్రజలు సుప్రభాత సేవ నుండే స్వామి వారికి ప్రత్యేక అర్చన మిగతా 2 లో

మూలస్థాన ఎల్లమ్మకు

# పట్టు వస్త్రాలు

- శ్రీ కోదండ రామాలయం నుంచి సారె తెచ్చిన ఎమ్మెల్యే చెవిరెడ్డి
- సారె వెంట నడచి వచ్చిన తితిదే అధికారులు, స్థానికులు
- ఆలయం వద్ద సాదర స్వాగతం పలికిన పాలక మండలి చైర్మన్

**చంద్రగిరి, మేజర్ న్యూస్:** చంద్రగిరి గ్రామ దేవత శ్రీ మూలస్థాన ఎల్లమ్మతల్లి సంక్రాంతి మహోత్సవాల్లో భాగంగా బుధవారం కొండచుట్టు మహోత్సవం జరిగింది. అమ్మవారి కొండచుట్టు ఉత్సవానికి తిరుమల తిరుపతి దేవస్థానం తరపున సారెను సమర్పించారు. చంద్రగిరి శ్రీ కోదండ రామస్వామి ఆలయం నుంచి సారెను ఊరేగింపుగా తీసుకుని వచ్చి అమ్మవారికి సమర్పించారు. చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి దంపతులతో పాటు టీటీడీ డిప్యూటీ ఈవోలు అమ్మవారి సారెను ఊరేగింపుగా తీసుకువచ్చారు. సారె తీసుకు వచ్చే క్రమంలో పలుచోట్ల భక్తులు పూల దండలు, హారతులు సాదరంగా స్వాగతం పలికారు.



**అమ్మకు సారెను సమర్పించడం ఆనవాయితీ**

శ్రీ మూలస్థాన ఎల్లమ్మ తల్లి ఆలయంలో మిగతా 2 లో

సామాజిక సాధికారత

## ప్రభుత్వంతోనే సాధ్యం : ఎంపీ

**అంబేద్కర్ ఆశయాలు అమలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం : జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి**



తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్ : రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా రాష్ట్రంలో నేడు పరిపాలన సాగుతోందని ఎంపీ డాక్టర్ గురుమూర్తి తెలిపారు. ప్రభుత్వం అధికారికంగా ఏర్పాటు చేసిన సామాజిక సమత సంకల్పం కార్యక్రమంలో భాగంగా బుధవారం ఆర్టీసీ బస్టాండ్ వద్దనున్న బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఎంపీ గురుమూర్తి, జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి, నగర పాలక సంస్థ కమిషనర్ హరిత మిగతా 2 లో

## ఏప్రిల్ నెల శ్రీవారి ఆర్జిత సేవా టికెట్ల కోటా విడుదల

**తిరుమల, మేజర్‌న్యూస్ :** శ్రీవారి దర్శనార్థం వచ్చే భక్తులకు సౌకర్యవంతంగా ఉండేలా టీటీడీ షెడ్యూల్ ప్రకారం ఏప్రిల్ నెల తిరుమల శ్రీవారి ఆర్జిత సేవలు, దర్శన టికెట్ల కోటాను విడుదల చేస్తోంది. ఇందులో భాగంగా ఏప్రిల్ నెలకు సంబంధించిన సుప్రభాతం, తోమాల, అర్చన, అష్టదళపాదపద్మారాధన ఆర్జిత సేవల ఆన్ లైన్ లక్కీడిప్ కోసం జనవరి 18వ తేదీ ఉదయం 10 గంటల నుండి 20వ తేదీ ఉదయం 10 గంటల వరకు నమోదు చేసుకోవచ్చు. లక్కీడిప్‌లో టికెట్లు పొందిన భక్తులు జనవరి 22వ తేదీ మధ్యాహ్నం 12 గంటలలోపు రుసుము చెల్లించి వాటిని ఖరారు చేసుకోవాల్సి ఉంటుంది. కల్యాణోత్సవం, ఆర్జిత బ్రహ్మోత్సవం, ఊంజల్ సేవ, సహస్రదీపాలంకార సేవాటికెట్లను జనవరి 22వ తేదీ ఉదయం 10 గంటలకు విడుదల చేస్తారు. వర్చువల్ సేవా టికెట్లను జనవరి 22వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు విడుదల చేస్తారు. శ్రీవారి వార్షిక వసంతోత్సవం ఏప్రిల్ 21 నుండి 23వ తేదీ వరకు జరుగునుంది. ఇందుకు సంబంధించిన సేవా టికెట్లను జనవరి 22వ తేదీ ఉదయం 10 గంటలకు విడుదల చేస్తారు. అంగప్రదక్షిణం టోకెన్ల కోటాను జనవరి 23వ తేదీ ఉదయం 10 గంటలకు విడుదల చేస్తారు. శ్రీవాణి ట్రస్టు బ్రేక్ దర్శనం, గదుల కోటాను జనవరి 23వ తేదీ ఉదయం మిగతా 2 లో

వైభవంగా శ్రీ ములస్థానమ్మ

## కొండచుట్టూ ఉత్సవం...

**- అమ్మవారికి విశేషంగా పూజలు నిర్వహించిన భక్తులు**

**- కర్పూర హారతులతో ... అమ్మవారికి మంగళహారతులు పట్టిన వివిధ గ్రామాల మహిళలు**

**- ధర్మరాజుల గుడి నుండి ప్రారంభమైన కొండ చుట్టూ తిరణాళ్ళు...**



**చంద్రగిరి, మేజర్ న్యూస్:** చంద్రగిరి గ్రామ దేవత శ్రీ మూలస్థాన ఎల్లమ్మ కొండ చుట్టూ ఉత్సవం అంగరంగ వైభవంగా అధికారులు ప్రజలు బుధవారం నిర్వహించారు. సంక్రాంతి ఉత్సవాలలో భాగంగా కనుమ పండుగ రోజు కొండ చుట్టూ ఉత్సవం జరగడం ఆనవాయితీ. దీంతో శ్రీ మూలస్థానమ్మ ఉత్సవమూర్తిని అశ్వ వాహనంపై అధిష్టించి ఆలయంలో విశేష పూజలు నిర్వహించారు. అనంతరం బుధవారం మధ్యాహ్నం అమ్మవారు వాహనం ముందు కళా బృందాలు నృత్యాలు చేసుకుంటూ వెళుతుండగా అమ్మవారు అశ్వవాహనంపై విహరిస్తూ చంద్రగిరి ధర్మరాజుల ఆలయం వద్ద కొలువుదీరారు. అక్కడ గ్రామస్తులు విశేష పూజలు చేశారు. అనంతరం శ్రీ ధర్మరాజుల స్వామి అమ్మవారి మిగతా 2 లో



బ్రాహ్మణపల్లిలో

## వైభవంగా జల్లికట్టు

**- వేలాదిమంది తరలివచ్చిన జనం**

**- కోడె గిత్తల తాకిడికి యువకులు బేజారు**

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** సంక్రాంతి పండుగలో చివరి రోజైన ముక్కనుమ ను పురస్కరించుకుని వెదురుకుప్పం మండలం బ్రాహ్మణపల్లిలో బుధవారం జల్లికట్టు అంగరంగ వైభవంగా జరిగింది. జల్లికట్టును వీక్షించడానికి చుట్టుపక్కల మండలాల నుండి ప్రజలు వేలాదిమందిగా తరలివచ్చారు. కోడె గిత్తలను అందంగా తీర్చిదిద్దారు. గిత్తల కొమ్ములకు అందమైన వివిధ ఆకృతులతో కూడిన పలకలను కట్టారు. అల్లెను ఏర్పాటు చేసి జనం పైకి కోడె గిత్తలు ను వదిలారు. జనం పైకి దూసుకు వెళ్లడంతో వాటిని నిలువరించే ప్రయత్నం యువకులు చేశారు. కానీ వాటి తాకిడికి యువకులు బేజారు పడ్డారు. కొన్ని యువకులు చేతికి చిక్కడంతో పట్టీలు దక్కించుకున్న ఆనందంతో యువత కేరింతలు కొట్టారు. జల్లికట్టును వీక్షించడానికి ప్రజలు గ్రామంలోని మిద్దెలు, చెట్లను ఆశ్రయించారు. వేలాదిమంది ప్రజలు జల్లికట్టును వీక్షించడానికి తరలిరావడంతో బ్రాహ్మణపల్లి గ్రామం జనసంద్రంగా మారింది. కార్యనిర్వాహకులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.



## మూలస్థాన ఎల్లమ్మకు పట్టు వస్త్రాలు

జరిగే సంక్రాంతి ఉత్సవాల సందర్భంగా కొండ చుట్టు రోజున స్థానిక ఎమ్మెల్యే హోదాలో చెవిరెడ్డి సారెను సమర్పించడం ఆనవాయితీ. అమ్మ వారికి సారెను సమర్పించే క్రతువులో ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, చెవిరెడ్డి లక్ష్మీ దంపతులు కలసి రాగా స్థానిక ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు, పార్టీ నేతలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. అమ్మ వారి ఆలయం వద్ద పాలక మండలి అధ్యక్షులు యారాశి చంద్రశేఖర్ రెడ్డి సాదర స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేయించారు. అనంతరం ఆలయ ఈవో తిమ్మారెడ్డి ఆశీర్వచనం, అమ్మ వారి తీర్థ ప్రసాదాలు అందించారు.

**ఆలయ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే**

శ్రీమూలస్థాన ఎల్లమ్మ తల్లి పున:నిర్మాణ పనులు శరవేగంగా సాగుతుండటంతో ఎమ్మెల్యే చెవిరెడ్డి నిర్మాణ పనులను పరిశీలించారు. వీలైనంత త్వరగా గర్భాలయం పూర్తి చేసి కుంబాభిషేకం జరిగేలా చూడాలని గుత్తేదారుకు సూచించారు. ఆలయ నిర్మాణ పనులు ఒక్క రోజు కూడా ఆగకుండా నిరంతరాయంగా జరిగేలా చూడాలని ఆలయ అధికారులకు సూచించారు. అమ్మవారి భక్తులకు ఆటంకం కలగకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని చెప్పారు. పనులు ఏ మాత్రం ఆలస్యం కాకుండా సకాలంలో పూర్తి చేయాలని, ఏ అవసరం వచ్చినా తనను సంప్రదించాలని అక్కడి అధికారులకు సూచించారు.

**అలరించిన కళా ప్రదర్శనలు**

అమ్మవారి కొండ చుట్టు ఉత్సవాలకు సారె సమర్పణ కార్యక్రమంలో పలువురు కళాకారులు తమ రూపాలతో భక్తులను అలరించారు. అమ్మవారి వేషదారణలతో పాటు ఆంజినేయుడు, కాళీమాత వేషాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. అలాగే కేరళ వాయిద్యాలు, డప్పు కళాకారుల విన్యాసాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

### వైభవంగా శ్రీ ములస్థానమ్మ
## కొండచుట్టూ ఉత్సవం...

వాహనం వెనుక ఉత్సవమూర్తిగా వాహనంపై అధిష్టించి పయనించగా గా అమ్మవారు కొండ చుట్టు మహోత్సవానికి బయలుదేరారు. అమ్మవారి వెనక ధర్మరాజు స్వామి, మిట్టమీద గంగమ్మ, అంకాలమ్మ, మాతమ్మ, ముత్యాలమ్మ దేవతలు చంద్రగిరి హైవే బ్రిడ్జి వరకు వివిధ వాహనాలపై అధిష్టించి ఊరేగారు. అనంతరం అమ్మవారు పందు చుట్టూ బయలుదేరగా వెనక ధర్మరాజుల స్వామి వారు మాత్రమే వెళ్ళగా మిగిలిన దేవతలు వెనుదిరిగారు. ఈ నేపథ్యంలో అమ్మవారు వెంకటం పేట, రాయల పురం, అగరాల కు చేరుకోని అక్కడ అరిమాను గంగమ్మ అలయం ఎదుట కొలువుదీరారు. అక్కడ పూజలు అందుకున్న అనంతరం ఐతేపల్లి, పులిత్తివారిపల్లి, ఎజీ పల్లి, కొటాల, బందార్లపల్లె, రామిరెడ్డిపల్లి, నాగయ్యగారిపల్లి మీదగా దుర్గం కొండను చుట్టి మహిళల నుంచి పూజలు అందుకుంటూ ఓం శక్తి నామస్మరణల మధ్య అశ్వ వాహనంపై విహరించారు. ఈ సందర్భంగా మహిళలు పెద్ద ఎత్తున

## మొదటి పేజీ తరువాయి

అమ్మవారికి మంగళహారతులతో విశేష పూజలు చేశారు. అమ్మవారి వాహనం పల్లెల్లో వివరిస్తుండగా పెద్ద ఎత్తున భక్తులు ఓం శక్తి నామస్మరణను స్మరించారు. ఈ కార్యక్రమంలో పలువురు భక్తులు, ఆలయ బోర్డు ఛైర్మన్ యారాశి చంద్రశేఖర్ రెడ్డి, ఆలయ ఈవో తిమ్మారెడ్డి, సభ్యులు సుహాషిణి, కోళ్ల మల్లికార్జున, విజయ్ కుమారి, మాధవి, వేమారెడ్డి, శీరీష్ కుమార్, మదన్ మోహన్ రెడ్డి, అర్చక బృందం తదితరులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ నెల శ్రీవారి ఆర్జిత సేవా టికెట్ల కోటా విడుదల

11 గంటలకు విడుదల చేస్తారు. వృద్ధులు, దివ్యాంగులకు దర్శన టోకెన్ల కోటాను జనవరి 23వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు విడుదల చేస్తారు. ప్రత్యేక ప్రవేశ దర్శనం రూ.300 టికెట్ల కోటాను జనవరి 24వ తేదీ ఉదయం 10 గంటలకు విడుదల చేస్తారు. తిరుమల, తిరుపతిలో వసతి గదుల బుకింగ్ జనవరి 24వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు విడుదల చేస్తారు. ఏప్రిల్ నెలకు సంబంధించి జనవరి 27న ఉదయం 11 గంటలకు తిరుమల, తిరుపతికి చెందిన శ్రీవారి సేవ కోటాను, మధ్యాహ్నం 12 గంటలకు నవనీత సేవ కోటాను, మధ్యాహ్నం 1 గంటలకు పరకామణి సేవ కోటాను విడుదల చేస్తారు. భక్తులు ఈ విషయాలను గమనించి వెబ్ సైట్‌లో సేవా టికెట్లను బుక్ చేసుకోవాలని కోరడమైనది.

## గుంటప్ప తిరునాళ్లులో పోటెత్తిన భక్తజనం

అభిషేకాలను నిర్వహిస్తారు. మరి కొంతమంది భక్తులు స్వామివారికి పొంగుల్లో నైవేద్యం సమర్పించి తముక్కులను చెల్లించుకున్నారు. అదేవిధంగా ఆలయం ముందున్న ధ్వజస్తంభం వద్ద కొబ్బరికాయలు కొట్టి ,కర్పూర హారతులతో స్వామివారికి హారతులు తమ ముక్కలు చెల్లించుకున్నారు. దీంతో ఆలయ నిర్వహకులు స్వామివారి దర్శనార్థం కొరకు ప్రత్యేక క్యూలైన్లను ఏర్పాటు చేసి స్వామి వారి దర్శన భాగము కల్పిస్తున్నారు. అదేవిధంగా పెనుమూరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ కామసాని విజయ్ కుమార్ రెడ్డి కుటుంబీకులు స్వామివారిని దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. అదేవిధంగా పార్వతీదేవి సమేత పులిగుంటి ఈశ్వరుడి గిరి ప్రదక్షణ కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఉత్సవమూర్తులైన పార్వతి దేవి సమేత పులిగుంటి ఈశ్వర కలస విగ్రహాలకు ప్రత్యేక పూల అలంకరణతో శేష వాహనంపై స్థానిక దేవాలయం నుండి గుంటిపల్లి రోడ్డు, కన్నిక పురం రోడ్డు, కొత్త రోడ్డు, ఠానామిట్ట, దొడ్ల డైరీ రోడ్డు మీదుగా మేళతాళాలతో వైభవంగా గిరిప్రదక్షిణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ గుంటప్ప తిరణాల్లో భక్తులతో కిటకిటలాడారు. పెనుమూరు కి మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న గుంటుపల్లి పంచాయతీ పరిధిలో ప్రకృతి అందాలలో మధ్య సుమారు 1000 అడుగుల ఎత్తులో ఉన్న పులిగుండు సాక్షాత్తు పార్వతి, పరమేశ్వరుల ప్రతిరూపాల ఇక్కడ ప్రజలు నమ్ముతున్నారు. ప్రతి ఏడాది సంక్రాంతి పండుగ చివరి రోజున ఈ పులిగుండు వద్ద వెలసిన పార్వతి దేవి సమేత పులి గుంటీశ్వరుడు గుంటప్ప తిరునాళ్లు అత్యంత వైభవంగా నిర్వహిస్తారు. ఈ తిరునాళ్లలో పెనుమూరులోని రామలింగేశ్వర స్వామి పార్వతి దేవి సమేత ఈ తిరునాళ్ల ఉత్సవాల్లో విహారయాత్రకు వచ్చేవారని పూర్వీకులు చెబుతున్నారు. ఈ కొండ చుట్టూ తిరనాళ్లను చూసేందుకు వేలాది మంది భక్తులు ఇక్కడికి విచ్చేసి ఈ తిరునాళ్లలో పాల్గొంటారు. అదేవిధంగా మరికొంతమంది భక్తులు సుమారు వెయ్యి అడుగులు ఎత్తులో ఉన్న పులిగుండు పైకెక్కి ప్రకృతి అందాలను ఆహ్వాదిస్తున్నారు. ఈ కొండ చెట్టు తిరునాళ్లలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పెనుమూరు శిక్షణ డి.ఎస్.పి అధికారి పవన్ కుమార్ ప్రత్యేక బందోబస్ ఏర్పాట్లు చేపట్టారు.

### సామాజిక సాధికారత
## ప్రభుత్వంతోనే సాధ్యం : ఎంపీ

కలిసి వూలమాల వేసి, మానహారంలో చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ గురుమూర్తి మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని విధంగా 125 అదుగుల అతి పెద్ద అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యునతికి కోసం వారి కుటుంబాలలో ఆర్థిక స్థిరత్వం, సమానత్వం కోసం ముఖ్యదులతో వైఎస్ జగన్మోహన్రెడ్డి అహర్నిశలు క్రమిస్తున్నారన్నారు. సంక్షేమ పాలన కొనసాగాలంటే అందరూ సీఎం జగన్మోహన్రెడ్డికి అండగా ఉండాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. అందరూ కంకణ బద్దులై జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకునేందుకు కృషి చేయాలని పిలుపు నిచ్చారు. అనంతరం జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ బీఆర్ అంబేద్కర్ భావజాలాన్ని మన రాష్ట్ర ప్రభుత్వం అనులు చేస్తోందన్నారు. ఈ నెల 19న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి విజయవాడలోని స్వరాజ్ మైదాన్లో సుదూరు 400 కోట్లలో సుమారు 20 ఎకరాల్లో అంబేద్కర్ స్మృతివనం ఏర్పాటుతో 125 అదుగుల అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ చేపడుతున్నారన్నారు. సామాజిక న్యాయానికి స్ఫూర్తిగా రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న శేపథ్యంలో సామాజిక సమతా సంకల్పంలో భాగంగా ఈనెల 4 నుంచి 19వ తేదీ వరకు వివిధ కార్యక్రమాల నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రతి సచివాలయం నుంచి ఐదు మందిని ఈనెల 19న విజయవాడలో జరిగే అంబేద్కర్ విగ్రహోస్కరణ కార్యక్రమానికి బస్సు ఏర్పాటు చేసి వంచడానికి చర్యలు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ అధికారి చెన్నయ్య, బీసీ వెల్ఫేర్ అధికారి బాస్కర్ రెడ్డి, డెప్యూటీ కమిషనర్ చంద్రమౌళీశ్వరెడ్డి, అధికారులు ప్రజాప్రతినిదులు, సంమాల ప్రతినిధులు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

## 22 న ఓటర్ల తుది జాబితా ప్రచురణ జరగాలి : అబ్జర్వర్ పోలా భాస్కర్



**తిరుపతి, మేజర్ న్యూస్ :** ఎన్నికలకమిషన్ ఆదేశాల మేరకు ప్రత్యేక ఓటర్ల సవరణ -2024 ఓటర్ల తుది జాబితా ఈనెల 22 న ప్రకటించాలని, ప్రకటన అనంతరం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులకు మరుసటి రోజే జాబితా అందించాల్సి ఉంటుందని రోల్ అబ్జర్వర్ పోలా భాస్కర్ సూచించారు. బుధవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్‌లో అబ్జర్వర్ గా మూడవ సమావేశం జిల్లా కలెక్టర్‌తో, ఇ ఆర్ ఓ లతో ఓటర్ల తుది జాబితా ప్రచురణ పై చేపట్టాల్సిన చర్యలపై రోల్ అబ్జర్వర్ పలు సూచనలు చేసారు. ముందుగా జిల్లా కలెక్టర్ వివరిస్తూ జిల్లాలో ముసాయిదా జాబితా 2023అక్టోబర్ 27 ప్రకటించడం జరిగిందని, అన్ని రకాల ఫారమ్స్ 4,15,235 అందాయని 0.17 శాతం మాత్రమే పరిశీలనలో వున్నాయని మిగిలినవి పరిశీలించి పూర్తి చేసామని అన్నారు. నియోజక వర్గ స్థాయిలో, జిల్లా స్థాయిలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు జరిపి ఎస్ ఎస్ ఆర్ -2024 పై సమాచారం ఎప్పటికప్పుడు అందించడం జరుగుతున్నదని అన్నారు. ఈనెల 22 న ఓటర్ల తుది జాబితా ప్రచురణకు జిల్లా యంత్రాంగం సిద్దంగా వుందని వివరించారు. రోల్ అబ్జర్వర్ పోలా భాస్కర్ మాట్లాడుతూ జిలాల్లో అందిన పిర్యాదులు పూర్తిగా పరిష్కరించాలని, తుది జాబితా ప్రచురణ కోసం ఎన్నికల కమిషన్ వెబ్ సైట్ బీటా వర్షన్ అందుబాటులోకి తెచ్చిన విషయం తెలుసు తప్పనిసరి ఎ ఇ ఆర్ ఓ లు, ఇ ఆర్ ఓలు పూర్తిస్థాయిలో మరోసారి పరిశీలించి ఓటర్ల జాబితా, సీరియల్ నెంబర్లు వంటివి నిర్ధారణ జరగాలని అన్నారు. నియోజక వర్గాల వారిగా జాబితా రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందించాలని వారివద్ద తప్పనిసరి రసీదు పొందాలని అన్నారు. ఇక కొత్త ఓటర్లకు కార్డుల ప్రింటింగ్, పంపిణీ పై ఎన్నికలకమిషన్ అనుమతితో త్వరగా ఓటర్లకు అందించాలని అన్నారు. ప్రతి కొత్త నమోదు, తోలగింపు, మార్పు ఓటర్ల కు సంబంధించి ఫైల్స్ సిద్దంగా వుండాలని, ఎన్నికల కమిషన్ పరిశీలనలో వీటిని పరిశీలిస్తారని అన్నారు. ఈ సమీక్షలో తిరుపతి నగరపాలక కమిషనర్ హరిత, జిల్లా రెవెన్యూ అధికారి పెంచల కిషోర్, ఆర్డిఓ లు కిరణ్ కుమార్ , నిశాంత్ రెడ్డి, చంద్రముని, శివశంకర్ రెడ్డి, ఎ ఇ ఆర్ ఓ లు, సెక్షన్ సూపరిన్ టెన్ డెంట్ చంద్ర శేఖర్ అధికారులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను ప్రశ్నించే ఏకైక పార్టీ జనసేన పార్టీ

**- అధికారంలోకి రాగానే అన్ని సమస్యలను పరిష్కరిస్తాం**

**- న్యాయవాదులు చేపట్టిన రిలే నిరాహార దీక్షకు మద్దతుగా నిలిచిన జనసేన ఉమ్మడి జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్**




**తిరుపతి, మేజర్ న్యూస్:** రాష్ట్రంలో ఏ సమస్య వచ్చినా.. ఎవరు సమస్యల్లో ఉన్నా... ఆ సమస్య గురించి ప్రశ్నించే ఏకైక పార్టీ జనసేన పార్టీ. అడ్వకేట్స్ చేస్తున్న ఏపీ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ 2022 (యాక్ట్ 27/2023) రద్దు చేయాలి అని చేస్తున్న నీరసనకు మద్దతు పలికిన డాక్టర్ పసుపులేటి ప్రసాద్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర ప్రజలందరూ కూడా గోవింద గోవింద అనే విధంగా చేసిన వైసీపీ ప్రభుత్వం, ఆస్తులు గోవింద అనే చట్టాన్ని ఈ యొక్క జగన్ మోహన్ రెడ్డి తీసుకొచ్చారు. ఏపీ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ 2022 (యాక్ట్ 27/2023) ద్వారా ఎవరు సివిల్ కోర్టుకు వెళ్లకుండా రెవిన్యూ డిపార్ట్మెంట్ వాళ్ళు ఆస్తికి సంబందించిన ప్రతిఒక్కటి వాళ్ళే చేసుకునే విధంగా చేసారు. దీనివల్ల ప్రజలు పడుతున్న ఇబ్బందులు ప్రజలా పరిష్కారం కోసం కాకుండా తన సొంత స్వలాభాలకోసం పని చేసేలా చట్టాలు తీసుకొని వచ్చాడు. ఎక్సైజ్ డిపార్ట్మెంట్ ఉన్న కూడా వారి పనులు లేకుండా చేసారు, రెడ్ సండిల్ సంబందించిన అధికారులకు కూడా పనిలేకుండా చేసిన ఘనత ఎవరికైనా ఉంది అంటే అది మన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికే సాధ్యం అని చెప్పారు. వీరు చేపడుతున్న పనులు అన్ని రాజ్యాంగ బద్ధంగా కాకుండా ప్రైవేట్ సంస్థల ద్వారా చేస్తున్నారు, ఆస్తుల సంబందించిన కేసులు ఏవైనా ఉంటే అవి సివిల్ కోర్టుకు వెళ్లి పరిష్కరించుకునేవారు, కానీ ఇప్పుడు జగన్ రెడ్డి తెచ్చిన చట్టం వాళ్ళ ప్రజలకు ఇబ్బందులు కలిగేలాగా చేస్తున్నారు. ఇలాంటి చీకటి చట్టాలను వెంటనే రద్దు చేయాలని తెలియచేశారు. ఈ మధ్య మంగళగిరి లోని జనసేన పార్టీ కార్యాలయంలో అడ్వకేట్స్ సమావేశంలో పవన్ కళ్యాణ్ కూడా ఇలాంటి చట్టాలను రద్దు చేసేవిధంగా పోరాడుతాం అని చెప్పారు. ప్రజలకు అండగ న్యాయవాదులు చేపట్టిన ఈ సమ్మెకు జనసేన, టీడీపీ మద్దతు తెలుపుతుంది అని తెలియచేసారు. రాబోయే రెండు నెలల్లో మా జనసేన టీడీపీ ప్రభుత్వం ప్రజలా ప్రభుత్వం రాబోతుంది మా ప్రభుత్వం రాగానే ఇలాంటి చీకటి చట్టాలను రద్దు చేస్తాం అని చెప్పారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, టిడిపి రాష్ట్ర కార్యదర్శి దంపూరి భాస్కర్, జిల్లా కార్యదర్శి ఆనంద్, యువ నాయకులు చందు, తిరుపతి నగర కార్యదర్శులు కిరణ్ కుమార్, దిలీప్ కుమార్,లోకేష్, పురుషోత్తం, మనోజ్ కుమార్, మంగళం అధ్యక్షుడు జనసేన సాయి, జనసైనికులు నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## అయోధ్య అక్షింతలు పంపిణీ

**తిరుపతి కార్పొరేషన్, మేజర్ న్యూస్:** అయోధ్యలోని భవ్యమైన రామ మందిర ప్రాణ ప్రతిష్ట సందర్భంగా విశ్వవ్యాప్తంగా జరిగే శ్రీరామ పూజిత అక్షింతల భక్తులకు అందజేశారు. బుధవారం శివ జ్యోతి నగర్ లోని శ్రీరామ భజన మందిరం వద్ద రామ భజన మందిర చైర్మన్ కొత్తపల్లి మునిరత్నం, ఆలయ పూజారి రాయలసీమ రంగస్థలం చైర్మన్ గుండాల గోపీనాథ్ భజన మందిరానికి విచ్చేసిన భక్తులకు అక్షింతల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గుండాల గోపీనాథ్ రెడ్డి మాట్లాడుతూ అయోధ్య రామ మందిర విగ్రహ ప్రాణ ప్రతిష్ట తరువాత అక్షింతలు అందిన ప్రతి ఒక్కరూ పూజ్యులు నిర్వహించి అక్షింతలను ఇంట్లో ఉన్న ప్రతి ఒక్కరూ తలపై వేసుకొని స్వామివారి ఆశీస్సులు పొందాలని కోరారు.

## 110 మందికి వైద్య పరీక్షలు




**కుప్పం, మేజర్ న్యూస్:** ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కుప్పం మండల పరిధిలోని గుడ్డనాయన పల్లి గ్రామంలో బుధవారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో 110 మందికి వైద్య పరీక్షలు ఉచితంగా మందులు అందజేసినట్లు ఎన్టీఆర్ ట్రస్ట్ వైద్యులు మధు ఝాన్సీ రాణి పార్థసారథి తెలిపారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉచితంగా మెరుగైన వైద్య సేవలు అందించాలన్న లక్ష్యంతో ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గ్రామాల్లో వైద్య శిబిరాలు నిర్వహించి మందులు అందజేయడం జరుగుతుందని వారు తెలిపారు.

## ఐ.ఆర్.ఎం కళాశాలలో 20 న మెగా జాబ్ మేల

**కుప్పం, మేజర్న్యూస్:** కుప్పం పట్టణంలోని ఐ.ఆర్.ఎం కళాశాల నందు 20-01-2024 వ తేదీ శనివారం రోజున మెగా జాబ్ మేళాను నిర్వహించనున్నట్లు కళాశాల చైర్మన్ బి.యం.దయానిధి తెలిపారు. ఈ జాబ్ మేళాలో బెంగుళూరు, చెన్నై, హైదరాబాద్ పట్టణాలకు చెందిన ప్రముఖ ఎం.ఎన్.సి కంపెనీలు పాల్గొననున్నట్లు తెలిపారు. కళాశాల అకాడమీక్ డైరెక్టర్ డా.మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ప్రముఖ కంపెనీలతోపాటు దాదాపు 20 ఎం.ఎన్.సి కంపెనీలు పాల్గొననున్నట్లు తెలిపారు. కళాశాల విద్యార్థులతోపాటు కుప్పం పరిసర ప్రాంతాలలో ఉన్న డిగ్రీ, పీజీ చదివిన విద్యార్థులు అందరూ శనివారం ఉదయం 9 గంటలకు కళాశాలలో రిజిస్ట్రేషన్ చేసుకొని రెసూమ్తో పాటు ఈ కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా తెలిపారు. విద్యార్థులందరూ ఈ సదవకాశాన్ని వినియోగించుకుని ఉద్యోగాలు మరియు ఇంటర్నల్ షిప్ పొందాలని ఆశిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి లక్ష్మిదేవి తెలిపారు.

## మున్సిపల్ కమిషనర్గా రాధిక



**కుప్పం,మేజర్ న్యూస్:** కుప్పం మున్సిపల్ కమిషనర్ గా నియమితులైన రాధిక బుధవారం బాధ్యతలు స్వీకరించారు.తిరుపతి కార్పొరేషన్ లో సెక్రటరీగా పని చేస్తున్న రాధికను కుప్పం మున్సిపల్ కమిషనర్ గా ప్రభుత్వం నియమించింది. దీంతో ఆమె బుధవారం బాధితులు స్వీకరించారు. గతంలో కుప్పం ఇంచార్జ్ కమిషనర్గా పనిచేస్తున్న పుంగనూరు కమిషనర్ నరసింహ ప్రసాద్ కు అదనపు బాధ్యతలను తప్పించారు. నూతన కమిషనర్ ను కౌన్సిలర్లు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ కౌన్సిలర్లు సురేష్ కుమార్, దాము, కస్తూరీ వేలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రంగోలి పోటీలు





**కుప్పం, మేజర్ న్యూస్:** కుప్పం మండలం, వెందుగాంపల్లి గ్రామంలో బుధవారం నాడు సంక్రాంతి వేడుకలను ద్వారకా టీమ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కుప్పం మండల మాజీ ఎంపీపీ డాక్టర్ వెంకటేష్, కుప్పం నియోజకవర్గ టిడిపి విస్తరణ విభాగం కమిటీ సభ్యులు, దళిత నాయకులు కన్నన్, రాజారాం, బాబులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వాహకులు మాట్లాడుతూ తెలుగువారి సాంప్రదాయాలను నేటి తరం చిన్నారులకు తెలియజేయడానికే ఇలాంటి వేడుకలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం ముఖ్య అతిథులు మాట్లాడుతూ తెలుగువారి సాంప్రదాయాలను నేటి తరం యువతకు తెలియజేసేలా అచ్చు తెలుగు సాంప్రదాయాన్ని పాటిస్తూ జరిగిన సంక్రాంతి వేడుకలు కనువిందుగా ఉందంటూ ఆనందం వ్యక్తం చేశారు. ఈ మధ్యకాలంలో పండుగల నేపథ్యంలో నేటి యువత పట్టణాలలో బార్లకు, పబ్బులకు వెళ్లి మద్యం మత్తులో తూగుతుండడం పరిపాటుగా మారిందన్నారు. వాటికి భిన్నంగా వెందుగాంపల్లి గ్రామానికి చెందిన ధర్మరాజుల దేవస్థాన ప్రాంగణంలో మన తెలుగింటి వారి సాంప్రదాయం ఉట్టి పడేలా ద్వారకా టీమ్ వేడుకలు నిర్వహించడం హర్షించదగ్గ విషయం అన్నారు. ఇందులో భాగంగా మహిళలకు రంగోలి పోటీలు, పురుషులకు తపస్సుమాను, కుండలు పగలగొట్టు పోటీలు, చిన్నారులకు మ్యూజికల్ చైర్స్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో గెలుపొందిన వారికి కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్య అతిథుల చేతుల మీదగా బహుమానాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ద్వారకా సంఘం నాయకులు, సభ్యులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జనవరి 19 నుండి కుల గణనపై సర్వే-ఎంపీడీవో

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** వెదురుకుప్పం మండలములో కుటుంబ, ఆర్థిక, సామాజిక కులగణన పై సర్వే జనవరి 19 నుండి జనవరి 28వరకు కుల గణన సర్వే జరగనున్నట్లు ఎంపీడీవో ప్రేమ్ రాజ్ కుమార్ బుధవారం తెలిపారు.ఈ సందర్భముగా యం.పి.డి.ఓ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశముల మేరకు జనవరి 19 నుండి మండలములోని అన్ని గ్రామములలో కుటుంబ సామాజిక, ఆర్థిక మరియు కులగణన పై సర్వే ఇంటి ఇంటి తనిఖీ చేసి సదరు సర్వేలో సచివాలయ సిబ్బంది మరియు వాలంటీర్లు సంయుక్తముగా నిర్వహించవలయునని తెలిపినారు. దినికి గాను 234 వాలంటీర్లు కస్టర్లకు 90 మంది సచివాలయ సిబ్బందిని కేటాయించడమైన దన్నారు. సంబందింత సిబ్బంది వాలంటీర్లు ప్రతి గృహమును సందర్శించి వాలంటీర్లు యాప్ ద్వారా వివరములను సేకరించవలసి వుంటుం దన్నారు.దీనికి సంబంధించి ప్రభుత్వముచే జారిచేయబడిన ఒ.సి,బిసి/యస్.సి, యస్.టి, సామాజిక వర్గములన్నింటిని 740 ఉపకులముల వివరములు జాబితను అందరికి తెలుయపరచి పకడ్బందిగా



సర్వే నిర్వహించవలసినదిగా ఆదేశించారు. గ్రామములేని వారికి తెలియపరచి గ్రామములో దండోరా ద్వారా ప్రతి ఒక్కరికి తెలియజేసి నిర్ణయించిన సమయము లోపల సర్వే పూర్తిచేయవలయునని తెలిపారు.. ఈ ప్రక్రియను పరిశీలించుటకు గాను 10 మంది మండల స్థాయి అధికారులు వెరిఫికేషన్ అధికారులుగా నియమించడము జరిగిందన్నారు. ఈ సర్వే జనవరి 28 నాటికి పూర్తిచేయవలసినదిగా ఎంపీడీవో తెలిపారు

# అంబేద్కర్ ఆశయం, ఎన్టీఆర్ చట్టబద్దత జగన్

- భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ కు ఎత్తైన విగ్రహంతో జగన్ ఆదర్శంగా నిలిచారు
- కులమతాలకు అతీతంగా కృష్ణా జిల్లాకు ఎన్టీఆర్ పేరు పెట్టారు
- బాబా సాహెబ్ ఆశయాలు జగన్ ద్వారా ప్రజల్లోకి.
- లిమాజీ ఎమ్మెల్సీ కందేరి జయచంద్ర నాయుడు వెల్లడి

**పిచ్చాటూరు మేజర్ న్యూస్ :** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కు దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు మహిళలకు ఆస్తిలో సమాన హక్కు బిల్లుకు చట్టబద్దత కల్పించగా, ప్రస్తుత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి విజయవాడ నడిబొడ్డున బాబా సాహెబ్ 125 అడుగుల ఎత్తైన విగ్రహం ఏర్పాటు తో పాటు రకరకాల పథకాల ద్వారా అంబేద్కర్ ఆశయాన్ని చిత్తశుద్ధితో అమలు చేస్తున్నారని మాజీ ఎమ్మెల్సీ కందేరి జయచంద్ర నాయుడు కొనియాడారు. ఈనెల 19న విజయవాడ నడిబొడ్డున 125 అడుగుల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఏర్పాటును పురస్కరించుకొని బుధవారం మాజీ ఎమ్మెల్సీ పిచ్చాటూరు విలేకరులతో మాట్లాడారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మహిళలకు ఆస్తిలో సమాన హక్కులు కల్పిస్తూ హిందూ కోడ్ బిల్లును లోక్ సభలో ప్రవేశపెట్టగా అది వీగిపోయిందన్నారు.

తాను ప్రవేశపెట్టిన బిల్లు వీగిపోవడంతో 27 సెప్టెంబర్ 1951 న బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తన న్యాయ శాఖ మంత్రి పదవికి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. ఆ తరువాత 1983 లో ఏపీ ముఖ్యమంత్రి బాధ్యతలు చేపట్టిన నందమూరి తారక రామారావు 14 ఏప్రిల్ 1983 న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి సతీమణి సవిత అంబేద్కర్ తో కలిసి తిరుపతి ఎస్వీ యూనివర్సిటీ సెనెట్ హాలు లో తన



అధ్యక్షతన జరిగిన బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్నారని తెలిపారు. ఈ సమావేశం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ లోక్ సభలో ప్రవేశపెట్టిన హిందూ కోడ్ బిల్ వీగిపోయిన పరిణామాలు చర్చకు దారితీసిందన్నారు. ఈ చర్చ ప్రేరణగా 1985లో ఎన్ టి ఆర్ సారధ్యంలో ఆంధ్ర ప్రదేశ్ అసెంబ్లీ లో హిందూ కోడ్ బిల్ ను ప్రవేశపెట్టి ఆమోదింప చేయడం ద్వారా దేశంలో ఏపీ మొట్టమొదటి హిందూ కోడ్ బిల్లు ఆమోదించి, చట్టబద్దత కల్పించిన రాష్ట్రంగా చరిత్రపుటాలకు ఎక్కింది అన్నారు. తదనంతరం మిగిలిన రాష్ట్రాలు హిందూ కోడ్ బిల్లును ఆమోదింపజేసి, లోక్ సభలో సైతం ఈ బిల్లు ఆమోదించబడింది. వీగిపోయిన మహిళా కోడ్ బిల్లుకు ఎన్టీఆర్ ద్వారా ఏపీ నాంది పలికి పునర్జీవం పోసిందని చెప్పడానికి గర్వంగా ఉందని జయచంద్ర నాయుడు తెలిపారు. మహిళా (హిందూ కోడ్ బిల్) బిల్లు కోసం తన మంత్రి పదవిని తృణప్రాయంగా త్యజించిన త్యాగశీలి బాబా సాహెబ్ అంబేద్కర్ ఎత్తైన విగ్రహం ఏర్పాటు చేయడం తో పాటు ఎన్టీఆర్ పేరును కుల,మతాలకు అతీతంగా ఆయన జన్మించిన కృష్ణా జిల్లాకు పెట్టి యుగపురుషులు ఇద్దరికీ గుర్తింపు తెచ్చిన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చరిత్రలో నిలిచిపోతారన్నారు.

ముఖ్యమంత్రి గా వైయస్ జగన్మోహన్ రెడ్డి పేద, బడుగు, బలహీన వర్గాల తో పాటు మహిళలకు రకరకాల ప్రభుత్వ సంక్షేమ పథకాలను విస్తృతం గా అమలు చేసి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్తున్నారని జయచంద్ర నాయుడు కొనియాడారు. ఈనెల 19న విజయవాడ నడిబొడ్డున బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 125 అడుగుల భారీ విగ్రహం ఆవిష్కరణ చేపట్టనుండడం సంతోషంగా ఉందన్నారు. ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన అంబేద్కర్ విగ్రహం ఏపీ లో ఏర్పాటు చేసి ఆయన ఖ్యాతిని మరొక్కసారి నలుదిక్కుల వ్యాపింప చేసిన ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కే దక్కుతుందని మాజీ ఎమ్మెల్సీ స్పష్టం చేశారు.

# దళారీలకు అడ్డాగా శ్రీకాళహస్తీశ్వరాలయం..!

- దేవాలయ ఆధ్యాత్మిక వాతావరణం కలుషితమైంది
- ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి పేరు చెప్పి రెచ్చిపోతున్న దళారీ మూకలు
- ఫ్రీ సర్వీస్ పేరుతో వేలాది రూపాయలు సంపాదన పరిపాలన గాడి తప్పింది
- చేతులెత్తేసిన ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్




**చిత్తూరు సిటీ, మేజర్‌న్యూస్:** ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన హిందూ ధార్మిక క్షేత్రం శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో దళారీ మూకలు రెచ్చిపోతున్నారు. ఫ్రీ సర్వీస్ పేరుతో ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి పేరు చెప్పి దళారి మూకలు దాదాపు 40 నుండి 50 మంది దేవాలయంలో తిష్ట వేసి వచ్చి పోయే వారికి దర్శనాలు చేపిస్తూ వేలాది రూపాయల సంపాదిస్తున్నారు. వేలాది రూపాయలు సంపాదిస్తూ దీని పేరు ఫ్రీ సర్వీసెస్ అని చెప్పి బుకాయిస్తున్నారు. దేవాలయంలో ఆధ్యాత్మిక వాతావరణం పూర్తిగా కలుషితమైపోయింది. దక్షిణ కాశీగా, దక్షిణ కైలాసంగా పిలువబడినటువంటి ముక్కంటి క్షేత్రం ఈరోజు పూర్తిగా దళారీల గుప్పెట్లోకి వెళ్లిపోయింది. శ్రీకాళహస్తి దేవాలయంలో ఒక సమాంతరమైనటువంటి పరిపాలనని ఈ దళారి మూకల కొనసాగిస్తున్నారు. సుదూర ప్రాంతాల నుండి భక్తులు స్వామివారిని దర్శించుకోవడానికి వస్తుంటారు. కానీ ఈ దళారీ మూకలు యొక్క ఆగడానికి బెంబేలెత్తిపోతున్నారు. భక్తుల పట్ల కూడా చాలా దురుసుగా ప్రవర్తిస్తున్నారు, క్యూలైన్ల దగ్గర, గేట్లు దగ్గర కూడా వీళ్ళ ఆగడాలకు అడ్డు అదుపు లేకుండా పోతున్నది. ఇది కాకుండా రాహుకేతు క్షేత్రంగా పిలవబడుతున్న శ్రీకాళహస్తిలో రాహుకేతు మండపాలలో వసూళ్ల దందా కొనసాగుతుంది. స్వామివారి ఆలయ ఆదాయాము, కన్నా ఈ యొక్క దళారీల ఆదాయం ఎక్కువగా ఉంది. ముఖ్యంగా శని, ఆదివారాలలో 4000 నుండి 5000వేల వరకు రాహు కేతు పూజలు జరుగుతున్నాయి. మిగతా సమయాలలో 2000 నుండి 3000 వరకు రాహు కేతు పూజలు జరుగుతుంటాయి. వీరి దగ్గర నుండి అదనంగా వసూళ్లు యధావిధిగా కొనసాగుతున్నాయి. ఇది కాకుండా రుద్రాభిషేకం చేసేటప్పుడు, ఆశీర్వచనాలు చే నిర్వహించేటప్పుడు వేలాది రూపాయలు చేతులు మారుతున్నాయి. ఈ యొక్క కలెక్షన్లు అన్నీ కూడా కిందిస్థాయి సిబ్బంది నుండి ఉన్నత అధికారుల వరకు వాటాలు పంచుకుంటున్నారు. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన హిందూ ధార్మిక క్షేత్రంలో ఇటువంటి ఘోరాల వలన భక్తులు మనోభావాలు దెబ్బతింటున్నాయి. ఎమ్మెల్యే స్టాఫ్ అని దాదాపు 40- 50 మంది ఆగడాలకు అడ్డు అదుపు లేకుండా పోతుంది. ఇంత జరుగుతున్న ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ నిమ్మకి నీరు ఎత్తినట్టు ఉండటం విచిత్రకరమని అన్నారు. పర్మినెంట్ సిబ్బంది 500 మంది ఉంటే వారి దగ్గర పని చేయించుకోకుండా ఈ ఫ్రీ సర్వీసెస్ పేరుతో ఉన్న దళారీలను వినియోగించుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఇప్పటికైనా శ్రీకాళహస్తి దేవాలయంలో దళారీలను తరిమికొట్టాలని, సామాన్య భక్తులకి దర్శనం కల్పించి, శీగ్రవంతమైన, సులభమైన సౌకర్యవంతమైన దర్శనం కల్పించాలని తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో డిమాండ్ చేశారు. ఈ విలేఖరుల సమావేశంలో రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, జిల్లా పార్టీ కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, టిడిపి బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి వెంకటేష్ యాదవ్, టిడిపి నాయకులు మేషక్, సురేష్, రాధాకృష్ణ మరియు పూతలపట్టు నియోజకవర్గం బీసీ సెల్ నాయకుడు ధరణి ప్రకాష్‌లు పాల్గొన్నారు.

## అంబులెన్స్‌లో ప్రసవం తల్లి, బిడ్డ క్షేమం



**గుడిపాల, మేజర్ న్యూస్:**
గుడిపాల మండల కేంద్రంలో 108 అంబులెన్స్ వాహనంలో పండింటి ఆడబిడ్డకు జన్మనిచ్చిన సంఘటన గుడిపాల మండలంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే గుడిపాల మండల చిత్తపార గ్రామానికి చెందిన సుజాత సుమారు 21 సంవత్సరాలు వయసు గల గర్భవతి ఉదయం 12 :20 నిమిషాలకు పురిటి నొప్పులు రావడంతో 108 వాహనాన్ని సంప్రదించారు. సకాలంలో 108 వాహనము ఇంటి వద్దకు వచ్చి గర్భవతి అయిన సుజాతను ఎక్కించుకొని మార్గమధ్యంలో ప్రసవ నొప్పులు ఎక్కువ కావడంతో 108 సిబ్బంది అత్యవసర మెడికల్ టెక్నీషియన్ శివకుమార్ చికిత్స అందించారు. అనంతరం పండింటి ఆడబిడ్డకు జన్మనిచ్చిందని తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నారని తల్లి బిడ్డకు వైద్యం అందించి గుడిపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించినట్లు 108 సిబ్బంది శివ కుమార్ తెలిపారు.

## ప్రతి పేద వాడి ఇంటి ముంగిట ప్రభుత్వ వైద్య సేవలు - డాక్టర్ అనూష



**గుడిపాల, మేజర్ న్యూస్:**
గుడిపాల మండల కేంద్రంలో పెయినపల్లి గ్రామ పరిధిలో ఈరోజు ప్రతి ఇంటి వద్దకే వైద్య సేవలు డాక్టర్ అనూష ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అనూష మాట్లాడుతూ ప్రతి పేదవాడు ఆరోగ్యమే ఉండటమే జగన్ ప్రభుత్వ కర్తవ్యమని డాక్టర్ అనూష తెలిపారు. సీజన్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించారు. ఎవరికైనా జ్వరం, దగ్గు తలనొప్పి, విరోచనాలు, మొదలైన సమస్యలు ఉంటే వెంటనే ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లి పరీక్షలు నిర్వహించుకోవాలని సూచించారు. నీటిని నిల్వ ఉండకుండా చూడాలని నీటిని నిల్వ ఉంచితే దోమల ద్వారా మలేరియా వ్యాధి సోకుతుందని ఆమె ప్రజలకు సూచించారు. ప్రభుత్వము ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రతి ఇంటి వద్దకే వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు. ప్రతి పేదవాడు ఆరోగ్యంగా ఉండడమే జగన్మోహన్ రెడ్డి ఆశయమని ఆమె తెలిపారు. మంచాన బారిన పడిన రోగులను తమ ఇంటి వద్దకే డాక్టర్ బృందంతో పరీక్షలు నిర్వహించి తగిన మందులను ఇవ్వడం జరుగుతుందన్నారు .కంటి సమస్యలు ఉంటే కంటి పరీక్షల ద్వారా పరీక్షించుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో సుమారు 67మంది ఓపి ద్వారా పరీక్షలు నిర్వహించారు. అనంతరం మందులను ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ అనూష రిజ్వాన్, శిరీష, గీత, శ్రీకర్, కవిత, 104 ప్రవీణ్ సిబ్బంది, రోగులు పాల్గొన్నారు.

## హెూరాహెూరీగా 'ఆడుదాం ఆంధ్ర' పోటీలు

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** మండల స్థాయి ఆడుదాం ఆంధ్ర పోటీలు బుధవారం హెూరాహెూరీగా జరిగాయి. మండలంలోని ఏతురు గ్రామంలో పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో కోకో, వాలీబాల్, క్రికెట్, కబడ్డీ, బ్యాట్మింటన్ పోటీలు నిర్వహించారు. ఎంపీపీ భాస్కర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ అలీమ్ భాషలు పర్యవేక్షించారు. ఎంపీపీ మాట్లాడుతూ మండల స్థాయిలో విజేతలకు జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయిలో పాల్గొనే అవకాశం ఉంటుందన్నారు.

## బ్లాస్టింగ్ లో బీహార్ యువకుడు మృతి



**గుడిపాల, మేనేజర్ న్యూస్ :** చిత్తూరు, వేలూరు .హైవే రోడ్ నందు అరుణ్ పురం క్రాస్ వద్ద ఎక్స్ప్రెస్ హైవే పనులు జరుగుతుంది. ఎక్స్ప్రెస్ హైవే వారు రింగ్ రోడ్డు పనులు నిర్మిస్తున్నారు .నిర్మాణంలో భాగంగా కొండ ప్రాంతంలో రాళ్లను పగలకొట్టడం కొరకు ఎక్స్ప్లోసివ్ బ్లాస్టింగ్ చేయగా కాపలాగా ఉంచిన బీహార్ వ్యక్తిపై ప్రమాదవశాత్తు అతని తల వద్ద పేలి తల భాగం చల్లాచెదురుగా పడి అక్కడికక్కడే మృతి చెందాడు మృతుడు దిశాడ,సుమారు 25 సంవత్సరాలు బీహార్ చెందిన వ్యక్తిగా గుర్తించారు. రోడ్డుపై కాపలాగా ఉన్న వ్యక్తిపై బ్లాస్టింగ్ జరిగి రాయి అతని తల తాకడంతో చెల్లాచెదురై అక్కడ మృతి చెందినట్లు ఎస్సై రామ్మోహన్ తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రామ్మోహన్ తెలిపారు. సంఘటన స్థలాన్ని తాసిల్దార్ బాబు రాజేంద్రప్రసాద్ సందర్శించి ప్రమాదానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. మృతదేహాన్ని పోస్ట్మాస్టర్ కోసం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై రామమోహన్ తెలిపారు.

## ఈ నెల 22న ఓటర్ల జాబితా విడుదల

- ఓటర్ల దినోత్సవం జనవరి 25న భారీ ఎత్తున ఈవీఎంలపై అవగాహన కార్యక్రమం
- జిల్లా రెవెన్యూ అధికారి రాజశేఖర్



**చిత్తూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్:**
ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఈనెల 22న తుది ఓటర్ల జాబితా ఇవ్వడం జరుగుతుందని ఇప్పటికే జిల్లాలో ఫారం 6, ఫారం 7 ఫారం -8 లకు సంబంధించి విచారణ పూర్తి అయిందని జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.రాజశేఖర్ అన్నారు.బుధవారం జిల్లా కలెక్టర్ ఛాంబర్ నందు రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ ఇంటింటి వెరిఫికేషన్ పూర్తి అయిందని క్షేత్ర స్థాయి లో విచారణ చేయడం జరిగిందని ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఈ నెల 22న తుది ఓటర్ల జాబితా విడుదల చేయడం జరుగుతుందని అన్నారు. డిసెంబర్ 9 వరకు వచ్చిన క్లైమ్ ల ను పూర్తిస్థాయిలో విచారణ చేయడం జరిగిందన్నారు. నోటిఫికేషన్ వచ్చేంతవరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందన్నారు. కళాశాలలు ఇతర ప్రాధాన్యత గల ప్రదేశాల వద్ద ఈనెల 25న ఈవీఎంలపై అవగాహన ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. నూతనంగా నమోదు అయిన ఓటర్లు ఒకే చోట 1400 కు పైగా ఉంటే మరో పోలింగ్ కేంద్రానికి ప్రతిపాదనలు పంపడం జరుగుతుందని రాజకీయ పార్టీల ప్రతినిధులు అడిగిన ప్రశ్నకు సమాధానంగా డిఆర్ఓ తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నుంచి భాస్కర్, పరదేశి, టిడిపి నుంచి సురేంద్ర కుమార్ వైఎస్ఆర్సిపి నుంచి ఉదయకుమార్ లు పాల్గొనగా సూపరిండెంట్ బ్యూలా తదితరులు పాల్గొన్నారు.

## చిత్తూరు నుంచి సేలంకు సైకిల్ యాత్ర ప్రారంభించిన సంజీవి



**చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్:**
దేశంలోని పలు రాష్ట్రాలలో నదుల అనుసంధానానికై సైకిల్ యాత్ర చేపట్టిన తమిళనాడు వాసి తాజాగా చిత్తూరు నుంచి సేలంకు సైకిల్ యాత్ర బుధవారం ప్రారంభించారు. తమిళనాడు రాష్ట్రం తిరువల్లూరు జిల్లా అమ్మయ్యరుకువ్వల గ్రామానికి చెందిన హెూటల్ నిర్వాహకుడు ఎస్. సంజీవి వ బుధవారం మధ్యాహ్నం చిత్తూరు నగరం నుంచి తమిళనాడు రాష్ట్రం సేలంకు సైకిల్ యాత్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా సంజీవి విలేకరులతో మాట్లాడారు. దేశంలో నదుల అనుసంధానం చేయాలని ఈ యాత్రను చేపట్టానని అన్నారు. ఇప్పటికే దక్షిణ భారతదేశంలోని కర్ణాటక, ఆంధ్ర, తమిళనాడు రాష్ట్రాలు ఉత్తర భారత దేశంలోని పలు రాష్ట్రాలలో సైకిల్ యాత్రను దిగ్విజయంగా పూర్తి చేశారు. యాత్రలో భాగంగా అన్ని రాష్ట్రాలలో ఉన్న నదులను అనుసంధానం చేసి వివిధ రాష్ట్రాలలో ఉన్న సాగునీటి సమస్యను పరిష్కరించుకోవాలని సూచించారు. సాగునీటి సమస్యలు పరిష్కారం జరగాలంటే దేశంలో నదుల అనుసంధానం చేయడమే మార్గమని తాను భావిస్తున్నట్టు చెప్పాడు. అందుకే నదుల అనుసంధానం ప్రాధాన్యతను వివరిస్తూ ఈ యాత్రను చేపట్టినట్టు సంజీవి తెలిపాడు. గతంలో కూడా రెండు పర్యాయాలు ఇదే రకంగా యాత్రను చేపట్టానన్నారు. ప్రస్తుతం చిత్తూరు నుంచి సేలం కు సైకిల్ యాత్ర చేయడంలో ప్రధానంగా ఈనెల 21వ తేదీన తమిళనాడు రాష్ట్రం సేలంలో డీఎంకే పార్టీ రాష్ట్ర సదస్సు జరగనుందని ఈ సదస్సుకు ముఖ్యమంత్రి స్టాలిన్ రానున్నారని తెలిపారు. ఈ సందర్భంగా ఆ సదస్సులో ముఖ్యమంత్రి స్టాలిన్ కు కలసి నదుల అనుసంధానం గురించి తన అనుభవాలను వివరించినట్లు సంజీవి తెలిపారు.

## పార్వేటి మండపాన్ని ఆర్కియాలజీ సర్వే ఆఫ్ ఇండియా పరిశీలించాలి

: భాను ప్రకాష్ రెడ్డి



**తిరుమల, మేజర్‌న్యూస్:** 800 ఏళ్ళ పురాతన పార్వేటి మండపాన్ని టీటీడీ కాలగర్భంలో కలిపేసిందని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి భాను ప్రకాష్ రెడ్డి విమర్శించారు. బుధవారం ఉదయం విఐపి విరామ సమయంలో శ్రీవారి సేవలో పాల్గొని మొక్కులు సమర్పించుకున్నారు. దర్శనానంతరం ఆలయం వెలుపల మీడియాతో భానుప్రకాష్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ. 500 ఏళ్లుగా ఎదురు చూస్తున్న ఘట్టం శ్రీ రామచంద్రమూర్తి ఆలయ నిర్మాణం మరో ఆరు రోజుల్లో కానుందన్నారు. ప్రధాని మోదీ పిలుపునిచ్చినట్లు ప్రతి ఇంటి ముందు ఐదు దీపాలు వెలిగించి స్వాగతం పలకాలని విజ్ఞప్తి చేసారు. 800 ఏళ్ళ చరిత్ర కలిగిన పార్వేటి మండపం చరిత్ర కాలగర్భంలో కలసిపోయాయని విమర్శలు చేశారు. తిరుపతి పాదాల మండపంతో పాటు శిథిలం అవుతున్న అన్ని మండపాలను పరిశీలిస్తారని అన్నారు. ఆర్కియాలజీ సర్వే ఆఫ్ ఇండియా వారు పార్వేటి మండపాన్ని పరిశీలించాలని కోరారు. పార్వేటి మండపాన్ని పునఃనిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు.

## చెవిరెడ్డిని కలసిన వీసీ శ్రీకాంత్ రెడ్డి

- తుడా ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి సత్కారం



**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ శ్రీకాంత్ రెడ్డి బుధవారం చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, తుడా ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డిలను మర్యాదపూర్వకంగా కలిశారు. వీసీగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఆయన వీరిద్దరినీ తొలిసారిగా కలసి శాలువతో సత్కరించారు. అనంతరం వీసీ శ్రీకాంత్ రెడ్డికి ఎమ్మెల్యే చెవిరెడ్డి అభినందనలు తెలిపి, గ్రామీణ ప్రాంతాల నుంచి ఉన్నత చదువులకై వచ్చే ఎంతో మందికి మంచి జరిగేలా విశ్వవిద్యాలయంను ఉన్నతస్థాయికి తీసుకువెళ్లాలని ఆకాంక్షించారు.

## శ్రీవారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు





**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. బుధవారం ఉదయం విఐపి విరామ సమయంలో ప్రముఖ సినీ నటుడు శ్యాం, ప్రభుత్వ విప్ కోరముట్ల శ్రీనివాసులు, తెలంగాణ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డిలు వేర్వేరుగా శ్రీవారి సేవలో పాల్గొని మొక్కులు సమర్పించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు.

# మెగా డీఎస్సీ పేరిట భారీ మోసం

- తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవి నాయుడు
- ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో...
- డీఎస్సీ ప్రకటిస్తానంటావా... సిగ్గు శరం ఉందా...మంత్రి బొత్స సత్యనారాయణ..? - మద్యం శాఖ కేటాయించాల్సిన వ్యక్తికి విద్యాశాఖ కేటాయించారు




**తిరుపతి, మేజర్ న్యూస్:** వైసీపీ అధికారంలోకి వచ్చిన ఐదేళ్ల కాలంలో భర్తీ చేయని ఉపాధ్యాయ ఉద్యోగాలు ప్రస్తుతం ఎన్నికల సమావేశంలో తరుణంలో మెగా డీఎస్సీ పేరిట నిరుద్యోగ ఉపాధ్యాయులను భారీగా మోసం చేస్తున్నారంటూ తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనిమిని రవి నాయుడు విమర్శించారు. బుధవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆనిమిని రవి నాయుడుతో పాటు తెలుగు యువత తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు అక్షింతల కృష్ణ యాదవ్ మాట్లాడారు. ఐదు సంవత్సరాలుగా తాడేపల్లి పాలసీల నిద్రపోతున్న ముఖ్యమంత్రి జగన్ రెడ్డి ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో డీఎస్సీ గుర్తుకొచ్చిందా అంటూ ప్రశ్నించారు. మోసపూరిత డిఎస్సీ ఐదు సంవత్సరాల నుండి త్వరలో త్వరలో అంటూ డీఎస్సీ అభ్యర్థుల గొంతు కోసిన జగన్ సర్కార్‌కు బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైంది అన్నారు. నిరుద్యోగుల చావు కు కారణం జగన్మోహన్ రెడ్డి అని,ఇవన్నీ జగన్మోహన్ రెడ్డి చేసిన హత్యలుగానే భావించాలన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అధికారంలోకి రావడానికి తాను ముఖ్యమంత్రి అయిన మొదటి నెలలోనే మెగా డీఎస్సీను ప్రకటిస్తా మొదటి డీఎస్సీ ప్రకటనలోనే 25 వేల పోస్టులను భర్తీ చేస్తా రాష్ట్రంలో 58 వేల టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి అని నమ్మ పలికిచ్చారన్నారు. అధికారంలోకి వచ్చి ఐదు సంవత్సరాలు పూర్తవుతున్న ఇంతవరకు ఒక్క డీఎస్సీ కూడా ప్రకటించలేదని ఒక్క టీచర్ పోస్టు కూడా నియామకం చేపట్టలేదని ఇంత పనికిమాలిన ముఖ్యమంత్రి, ఇంత మోసకారిని ప్రపంచంలో ఎవరూ చూడలేరని.. ఇతను మాటలను నమ్మి తల్లిదండ్రుల ఆస్తులు తనకా పెట్టి కోచింగ్ సెంటర్లు చుట్టూ తిరిగి కోచింగ్ తీసుకుని డీఎస్సీ నోటిఫికేషన్ రాకపోవడంతో తల్లిదండ్రులకు మొహం చూపించలేక సమాజంలో తల ఎత్తుకొని తిరగలేక కొందరు ఆత్మహత్యలు చేసుకున్నారని ఆరోపించారు. మరీ కొందరు గంజాయికి ,డ్రగ్స్ కు, మద్యానికి బానిసలు అయ్యారని జీవితాలు నాశనం చేసుకున్నారని ఇవన్నీ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన బూటకు హామీల వల్లనే జరిగిందని ఆయన ఎద్దేవా చేశారు... జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆదిమూలపు సురేష్ ను విద్యాశాఖ మంత్రి చేశారని ఆయనేమో రేపు ప్రకటిస్తా, ఎల్లుండి ప్రకటిస్తా అంటూ నిరుద్యోగులను మోసం చేస్తూనే వచ్చారన్నారు. జగన్మోహన్ రెడ్డి కలవాలని తాడేపల్లి ప్యాలెస్ వద్దకు వస్తే పోలీసులను అడ్డం పెట్టుకుని లాఠీలతో కొట్టి బూట్లతో తన్ని పోలీస్ స్టేషన్ లో పెట్టే పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం తిరుపతి పార్లమెంటు తెలుగు యువత అధ్యక్షులు అక్షింతల కృష్ణ యాదవ్ మాట్లాడుతూ ఈయనకు ఓట్లు వేసిందానికి బూటులతో తన్నిచ్చుకోవాలా అంటూ డీఎస్సీ అభ్యర్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్న ఈ ప్రభుత్వానికి చీమకుట్టినట్టు కూడా లేదని విమర్శించారు. ఈ ప్రభుత్వం మాకొద్దు అంటూ నిరుద్యోగులు రోదిస్తున్నారని.. గత ప్రభుత్వం తెలుగుదేశంలో మూడు డీఎస్సీలను పెట్టారని కొన్ని వేలమందికి టీచర్ పోస్టులు నియామకం చేపట్టిన ఈ ప్రభుత్వంలో ఒక్క పోస్టు కూడా చేపట్టకపోవడంతో డిఎస్సీ అభ్యర్థులు చంద్రబాబు ముఖ్యమంత్రి ఐతే తప్పా మనకు భవిష్యత్తు ఉండదని కృష్ణ యాదవ్ తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి తోట వాసు, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు కరణం సందీప్, నియోజవర్గ ప్రధాన కార్యదర్శి రఫీ, శ్రీరామ్ బాబి, గోపి, దిలీప్ రాయల్ తదితరులు పాల్గొన్నారు.

## మండల స్థాయి క్రికెట్ పోటీల్లో విజేతగా నిలిచిన పెద్దఈటిపాకం జట్టు



**సత్యవేడు, మేజర్ న్యూస్:** తిరుపతి జిల్లా,సత్యవేడు ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో జరిగిన మండల స్థాయి క్రికెట్ పోటీల్లో పెద్ద ఈటిపాకం క్రికెట్ జట్టు విజేతగా నిలిచింది.రాష్ట్ర ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహించాలన్న ఉద్దేశంతో ఆడుదాం ఆంధ్ర క్రీడా కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన విషయం తెల్సిందే.ఇందులో భాగంగానే కబడ్డీ,కోకో,వాలీబాల్,క్రికెట్ వంటి పోటీలను గ్రామ సచివాలయం,మండల స్థాయి,నియోజకవర్గస్థాయి,జిల్లాస్థాయి,రాష్ట్రస్థాయిలో నిర్వహించడం జరుగుతుంది.ఈ నేపథ్యంలో ఇటీవల మండలంలో 17 సచివాలయ పరిధిలో జరిగిన క్రికెట్ పోటీల్లో పెద్దఈటిపాకం,సత్యవేడు4 సచివాలయం తుది పోరు చేరుకుంది.ఈ క్రమంలో పిడి మురళి,పిటి సతీష్,మనీ,పయనీ కుమార్ తదితరుల బృందం ఆధ్వర్యంలో ఈ రెండు టీములు బుధవారం జరిగిన ఫైనల్ పోటీలలో తలపడ్డారు.ఈ నేపథ్యంలో పెద్దఈటిపాకం క్రికెట్ టీం కెప్టెన్ గా శివ వ్యవహరించారు.కాగా పెద్దఈటిపాకం క్రికెట్ క్రీడాకారులు 10 ఓవర్లలో 94 పరుగులు చేయగా,సత్యవేడు నాలుగో సచివాలయ పరిధికి సంబంధించిన క్రికెట్ క్రీడాకారులు 9 ఓవర్లలో 64 పరుగులు చేసి ఆల్ అవుట్ అయినట్టు క్రికెట్ క్రీడా పర్యవేక్షకులు సతీష్ పేర్కొన్నారు.దీంతో మండల స్థాయిలో జరిగిన క్రికెట్ పోటీల్లో పెద్దఈటిపాకం క్రికెట్ జట్టు విజేత గా నిలిచింది.వీరు నియోజకవర్గ స్థాయిలో జరిగే క్రికెట్ పోటీల్లో పాల్గొననున్నారు.కాగా మండల స్థాయిలో జరిగిన క్రికెట్ పోటీల్లో విజేతగా నిలిచిన పెద్ద ఈటిపాకం క్రికెట్ జట్టుకు ఈ సందర్భంగా పెద్ద,చిన్న ఈటిపాకం సర్పంచులు రూబెన్,గోవిందస్వామి,పంచాయతీ సెక్రెటరీ జలజశ్రీ,సచివాలయ సిబ్బంది తదితరులు అభినందనలు తెలియజేశారు.

## షర్మిల రాకతో కాంగ్రెస్ పూర్వ వైభవం

- పార్టీ బలోపేతానికి ఏఐసీసీ కోఆర్డినేటర్లు
- మీడియాతో కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాంభూపాల్ రెడ్డి



**తిరుపతి కార్పొరేషన్, మేజర్ న్యూస్:** వైయస్ షర్మిల ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలుగా నియామకం కావడంతో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తథ్యమని, కాంగ్రెస్ బలోపేతానికి ఎఐసిసి ఆధ్వర్యంలో పార్లమెంటరీ కోఆర్డినేటర్లను నియమించాలని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు దొడ్డారెడ్డి రాంభూపాల్ రెడ్డి తెలిపారు. బుధవారం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో కాంగ్రెస్ పార్టీని వీడిన ముఖ్య నాయకులు, ప్రధాన భూమిక పోషించిన కార్యకర్తలు తిరిగి కాంగ్రెస్ పార్టీలోకి రావడానికి మొగ్గు చూపుతున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులతో సత్సంబంధాలు ఏర్పాటు చేసుకుంటున్నారని తెలియజేశారు. కాంగ్రెస్, ఇండియా కూటమితో దేశంలోనే కాక రాష్ట్రంలో కూడా బలమైన శక్తిగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు కొన్ని అసెంబ్లీ స్థానాలను కైవసం చేసుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. షర్మిల రాకతో వైయస్ రాజశేఖర్ రెడ్డి హాయంలో పనిచేసిన వారంతా కూడా కాంగ్రెస్ పార్టీలోకి రావడం ఖాయమని స్పష్టం చేశారు. పిసిసి కార్యదర్శి గౌడపేరు చిట్టిబాబు మాట్లాడుతూ వెనుకబడిన వర్గాలు, అనగారిన వర్గాలకు చెందిన ప్రజలను అధికార వైసీపీ ప్రభుత్వం అణిచివేతకు గురి చేసిందన్నారు.జగన్ ప్రభుత్వానికి నూకలు చెల్లిపోయాయని, రానున్న సార్వత్రిక ఎన్నికల్లో జగన్ ప్రభుత్వాన్ని ఇంటికి పంపడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. పిసిసి సభ్యులు సిద్దయ్య, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు చిత్తూరు శివశంకర్, పార్లమెంటు కాంగ్రెస్ యువజన విభాగం నాయకులు ప్రేమ్ సాగర్, సుబ్రమణ్యం, రఘు, వెంకటరామయ్య పాల్గొన్నారు.

## సిద్ధమవుతున్న ఓటర్ల జాబితా : ఓటర్ నమోదు అధికారి హరిత



**తిరుపతి కార్పొరేషన్, మేజర్ న్యూస్:** ప్రజలు, రాజకీయ పార్టీల ప్రతినిదులు, బూత్ లెవల్ ఏజెంట్ల సహకారంతో బూత్ లెవల్ ఆఫీసర్ల కృషితో ఓటర్ల తుది జాబితాను తప్పులు జరగకుండా సిద్ధం చేస్తున్నామని నియోజకవర్గ ఓటర్ నమోదు అధికారి, నగరపాలక సంస్థ కమిషనర్ హరిత తెలిపారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో గుర్తింపు పొందిన జాతీయ రాజకీయ పార్టీల ప్రతినిధులతో బుధవారం కమిషనర్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు ఓటర్ల తుది జాబితా జనవరి 22న వస్తుందని, ఇప్పటి వరకు అందిన ఫిర్యాదులు, ఆర్జీలను పూర్తి స్థాయిలో పరిశీలించి పరిష్కరించమని చెప్పారు. సమావేశంలో పాల్గొన్న రాజకీయ పార్టీల ప్రతినిధులు అడిగిన సందేహాలను నివృత్తి చేసామని చెప్పారు. ఈ సమావేశంలో ఓటర్ నమోదు అదనపు అధికారులు అర్బన్ తాహసిల్దార్ వెంకటరమణ, డిప్యూటీ కమిషనర్ చంద్రమౌళీశ్వర్ రెడ్డి, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## వేణుగోపాల స్వామి ఆలయంలో అన్నదానం



**కార్వేటినగరం. మేజర్ న్యూస్:** కార్వేటి నగరంలో వెలిసిన శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో ఉదయం ఆలయంలో అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పుత్తూరు, కొత్త తిమ్మాపురం గ్రామానికి చెందిన నరసింహులు రెడ్డి వారి జ్ఞాపకార్థం కోసం వారి కుటుంబ సభ్యులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అధికారి సురేష్ కుమార్ మాట్లాడుతూ ప్రతి శుక్రవారం, శనివారం భక్తులు ప్రజలు వారింట్లో జరిగే శుభకార్యాలు పుట్టినరోజు, పెళ్లిరోజు ఇలాంటి కార్యక్రమాలకు ఆవరణలో అన్నదాన కార్యక్రమాన్ని భక్తులకు ఏర్పాటు చేసే అవకాశాన్ని ఉపయోగించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## చెరువుల చేపల వేలం ద్వారా 2 లక్షలు ఆదాయం



**కార్వేటి నగరం, మేజర్ న్యూస్:** కార్వేటినగరం మేజర్ పంచాయతీలో చెరువుల చేపల వేలంపాట ద్వారా రెండు లక్షల 5,500 రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఈవో మణి తెలిపారు. కార్వేటినగరం మేజర్ పంచాయతీ కార్యాలయంలో బుధవారం మధ్యాహ్నం మూడు గంటలకు చెరువుల వేలం పాట స్థానిక సర్పంచ్ ధనంజయవర్మ అధ్యక్షతన జరిగింది. చెరువులు వేలంలో పద్మ సరస్సు చెరువు లక్ష 21000, చాకలి వాని గుంట 42,000, ఎద్దుల కసిం, 22,000, పోతవాణి గుంట 8000, దొరవారి గుంట 12,500 వేలంపాట నిర్వహించినట్లు తెలిపారు. వచ్చిన ఆదాయాన్ని పంచాయతీ అభివృద్ధికి ఖర్చు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిఎల్పిఓ నాగరాజు, ఎంపీడీవో మోహన్ మురళి, ఈవోపీఆర్డి లక్ష్మీపతి, ఏవో రవి కుమార్, కార్యాలయ సిబ్బంది వార్డు సభ్యులు సచివాలయం గ్రామస్తులు పాల్గొన్నారు.

## షోకాజ్ నోటీసుల కు సమాధానంగా వినతి పత్రం సమర్పణ



**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** కార్వేటినగరం ప్రాజెక్టు పరిధిలో ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో 37 వరోజు కొనసాగిన అంగన్వాడీల నిరవధిక సమ్మె సుమారు పది రోజుల మునుపు అంగన్వాడి ఉద్యోగులు విధుల్లోకి చేరాలంటూ ఆంక్షలతో కూడిన షోకాజ్ నోటీసులను ప్రభుత్వం జారీ చేయడంతో ఆ నోటీసులకు సమాధానంగా వినతి పత్రం ఐసిడిఎస్ సిడిపిఓ పద్మ సునంద అధికారినికి సమర్పించడానికి తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలంటూ నినాదాలు చేస్తూ ర్యాలీగా బయలుదేరి సిడిపిఓ సునందా దేవికి సమర్పించగా, సిడిపిఓ సునంద దేవి మాట్లాడుతూ షోకాజ్ నోటీసులను తీసుకున్న మీరు వెంటనే విధుల్లోకి చేరాలంటూ తెలిపారు. అయితే అంగన్వాడీ ఉద్యోగులు మా న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చేవరకు మేము ఈ సమ్మెను కొనసాగిస్తామని తెలిపి వినతిపత్రాలను సమర్పించారు.

### ముఖ్యమంత్రి ఆశయ సాధనకు సచివాలయ సిబ్బంది

# మరింత అంకిత భావంతో పనిచేయాలి

**వరదయ్యపాలెం, మేజర్ న్యూస్:** వరదయ్యపాలెం మండలం, వరదయ్యపాలెం మేజర్ పంచాయతీ బీసీ కాలనీకి చెందిన కే రామలింగం(69)తన వృద్ధాప్య పింఛను కొరకై పడరాని పాట్లు పడుతూ సూర్య దినపత్రిక దృష్టికి వచ్చారు. ఈ విషయంపై స్థానిక ఈఓ బసిరెడ్డి దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారం కొఅకు కృషి చేయాలని ఆ పెద్దాయన తరపున సూర్య విలేకరి,వరదయ్యపాలెం ప్రెస్ క్లబ్ ప్రధానకార్యదర్శి గుత్తి త్యాగరాజు విజ్ఞప్తి చేశారు. పెద్దాయనను పంచాయతీ కార్యాలయంకు పిలిపించి,ఈఓ బసిరెడ్డి పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. వయో వృద్ధుని భార్య జూలై నెలలో పరమపదించనదని,ఆమె మరణ ధ్రువ పత్రం పొందిన తర్వాత తనకు పింఛను కోసం కార్యాలయం కోసం వచ్చానని, వాలంటీర్ ను సంప్రదించానని ఆయన ఈఓ కు తెలిపారు. ఈఓ డిఏ ద్వారా అతని ఆధార్ నంబర్ ను పరిశీలించగా అతనికి పింఛను ఇప్పించడానికి అవకాశం ఉన్నదని తెలుసుకుని,వాలంటీర్ ను పిలిపించి,పింఛను దరఖాస్తు చేయడానికి కావలసిన కుల, ఆదాయ



ధ్రువీకరణ పత్రాలు వీలైనంత త్వరగా సిద్ధం చేసి,ఆన్లైన్ లో పెట్టాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష కార్యక్రమం పెద్ద ఎత్తున చేపట్టినప్పటికి ఇలాంటి వయో వృద్ధులను గుర్తించి,వారికి ధృవీకరణ పత్రాలు ఇప్పించక పోవడం,వారి పనితీరుకు ఇది ఒక నిదర్శనం. వైఎస్ఆర్ టియూసి మండల చైర్మన్ వేనాటి జగదీశ్ రెడ్డి కే రామలింగం(64)ఇంటికి వెళ్లి,పరిస్థితి తెలుసుకుని,ధైర్యం చెప్పి,తప్పకుండ పింఛను వస్తుందని భరోసా కల్పించారు. ఇదే రీతిలో పృథ్వి గురు అనే మరొకతనికి బియ్యపు కార్డు నందు తన పేరును ఎక్కించుకోడానికి సరైన సూచనలు ఇవ్వలేకపోయారు. జాయింట్ కలెక్టర్ స్థాయిలో గానీ,అది సరి చేయడానికి వీలు కాదు అని,సచివాలయ సిబ్బంది చెప్పడంతో,వయో వృద్ధుడైన అతను ఏమి చేయలేక,దిక్కు తోచక కూర్చున్నారు. రెవిన్యూ విభాగంలో కూడా కొన్ని పరిష్కారం కాని ఇబ్బందులతో,కొందరు సామాన్య ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సంక్షేమ పధకాలు చేపట్టి,ప్రజలను వాటిని చేరువ చేయడానికి సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసింది. ప్రతి 50 ఇళ్లకు ఒక వాలంటీర్ ను నియమించింది. రాజకీయ అండ వున్న వారు వాలంటీర్స్ గా నియమితుల య్యారు. అంతటి ప్రాధాన్యత కల్గిన సచివాలయ సిబ్బంది ముఖ్యమంత్రి ఆశయాలను ప్రజలకు చేరువ చేయడంలో ఇంకాస్త అంకిత భావం ప్రదర్శించవలసిన అవసరము ఎంతైనా ఉంది.

## గోల్డ్ మెడల్ పుష్పలత మా ఊరికే ఓ ఆణిముత్యం



**గంగవరం మేజర్ న్యూస్ :** ఎంటెక్ నందు గోల్డ్ మెడల్ సాధించిన పుష్పలత మా ఊరికే ఓ ఆణిముత్యం లా మెరిసిందని గ్రామస్తులు పేర్కొన్నారు. వివరాల్లోకి వెళ్తే మండలంలోని దండపల్లి గ్రామానికి చెందిన కొండయ్య, లక్ష్మీల దంపతులు కుమార్తె చేదు పట్టి పుష్పలత జనవరి 6వ తేదీ అనంతపురం జేఎన్టీయూఏ లో రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా గోల్డ్ మెడల్ సాధించినందుకు ఆనందముతో బుధవారం దండపల్లి గ్రామస్తులు, బంధువులు అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ పుష్పలత నిరుపేద కుటుంబం అయినప్పటికీ, తల్లిదండ్రులు కూలి పనులు చేసి ఉన్నత విద్య కోసం ప్రోత్సాహం కల్పించారని, వారి కష్టాలను గమనములో పెట్టుకుని పుష్పలత మంచి చదువును అభ్యసించి గోల్డ్ మెడల్ సాధించడం గ్రామానికి , ఆమె తల్లిదండ్రులకు, బంధువులకు మంచి పేరు తెచ్చిందని కొనియాడారు. పుష్పలత మాట్లాడుతూ తాను భవిష్యత్తులో ఐఏఎస్ ,ఐపీఎస్ చేయాలని ఉన్నప్పటికీ తన తల్లిదండ్రులు ఆర్థిక స్తోమత కొరవడిందని ఆవేదన వ్యక్తం చేస్తూ, అయినా తాను చదువు పైన చూపుతున్న ఉత్సాహాన్ని గుర్తించి ప్రభుత్వం కాని, దాతలుకాని ముందుకొచ్చి సహాయ సహకారాలు అందిస్తే ఉన్నత చదువులతో ఉద్యోగం సంపాదించి గ్రామానికి, సహకారం అందించిన దాతలకు మంచి పేరు తెస్తానని అభిప్రాయం వ్యక్తం చేశారు. చిన్నతనం నుండి ప్రోత్సహిస్తూ ఈ స్థాయికి తెచ్చిన తల్లిదండ్రులకు, గ్రామస్తులకు, ఉపాధ్యాయులకు, ఇంటర్లో ఫ్రీ చదువుకు అవకాశం కల్పించిన శ్రీ సాయి చైతన్య కళాశాల యాజమాన్యానికి, ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. అనంతరం గోల్డ్ మెడల్ సాధించిన పుష్పలతకు కీలపట్ల సర్పంచ్ చంద్రశేఖర్, కలగటూర్ సర్పంచ్ తనయుడు శివాజీ, టిడిపి గంగవరం మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు రవి, నాగేంద్ర, రామిరెడ్డి, దండపల్లి పంచాయతీ నాయకులు విద్యార్థినికి బహుమతిగా ఆర్థిక సహాయం అందజేశారు.

## హెల్తీ విలేజ్ జాతీయ వర్క్ షాప్ ఏర్పాట్లు పూర్తి : జిల్లా కలెక్టర్




**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్ :** నేటి నుంచి 20 తేదీ వరకు మూడు రోజులు శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో భారత పంచాయితీరాజ్ వారి సూచనల మేరకు రాష్ట్ర పంచాయితీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో సుస్థిర అభివృద్ధి లక్ష్యాల స్థానికీకరణపై రెండవ థీమ్ ఆరోగ్యకరమైన గ్రామం (హెల్తీ విలేజ్) అంశంపై జాతీయ వర్క్‌షాప్ కు ఏర్పాట్లు పూర్తి అయినట్లు జిల్లా కలెక్టర్ కే వెంకట రమణారెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ బుడితి రాజశేఖర్, ఏపి కమిషనర్ సూర్య కుమారి, స్పెషల్ కమిషనర్ సిరి ఏర్పాట్లను పర్యవేక్షించారని తెలిపారు. ఈ వర్క్ షాప్ లో కేంద్ర సహాయ మంత్రి పంచాయితీ రాజ్ శాఖ కపిల్ మోరేశ్వర్ పాటిల్, వివిధ రాష్ట్రాల నుండి రాష్ట్ర స్థాయి అధికారులు, డిపీఓ లు, జడ్పీ సిఈఓ లు ఇతర అధికారులు, స్థానిక సంస్థల ప్రతినిధులు జడ్పీ చైర్మన్లు, జడ్పీటిసి, సర్పంచ్ లు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ఇతర ప్రముఖులు పాల్గొంటారని తెలిపారు. దేశంలోని వివిధ రాష్ట్రాల నుండి మన రాష్ట్రం నుండి సుమారు వెయ్యి మంది పాల్గొననున్నారని తెలిపారు. సంబంధిత అంశాలపై వైద్య శాఖ, డిఆర్డిఏ, మెప్మా, టీటీడీ,మహిళా శిశు సంక్షేమ శాఖల స్టాల్ లు ఏర్పాటు చేశారన్నారు. మొదటి రోజు గురువారం ఉదయం రిజిస్ట్రేషన్ తదుపరి వర్క్ షాప్ కార్యక్రమాలు 10 గం.లకు ప్రారంభం అవుతాయని, ఇందులో మంత్రుల సందేశం ఉంటుందని, కేంద్ర పంచాయితీ రాజ్ శాఖ మంత్రి గిరి రాజ్ సింగ్ వారు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తమ సందేశం ఇస్తారని తెలిపారు. రేపటి రోజున ఉదయం సమావేశం నిర్వహణ అనంతరం మధ్యాహ్నం సంబంధిత అంశాలపై గ్రూప్ డిస్కషన్స్ జరగనున్నాయని, 20వ తేదీన క్షేత్ర సందర్శన ఉంటుందని తెలిపారు.

## పేదల ఆరోగ్యం కోసమే జగనన్న సురక్ష



**పుంగనూరు, మేజర్ న్యూస్:** పేద ప్రజల ఆరోగ్యాలను ఎప్పటికప్పుడు పరీక్షించి చికిత్సలు అందించేందుకే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ అలీమ్ భాషా బుధవారం తెలిపారు. పట్టణంలోని తూర్పు మొగసాల అర్బన్ హెల్త్ సెంటర్లో ఆరోగ్య శిబిరాన్ని మునిసిపల్ కమిషనర్ నరసింహా ప్రసాద్ తో కలిసి ప్రారంభించారు. చైర్మన్ మాట్లాడుతూ శిబిరంలో 349 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. చక్కెర, బీపీ వ్యాధులు అధికంగా ఉన్నాయని తెలిపారు. వీరితో పాటు గర్భవతులకు ఎప్పటికప్పుడు చికిత్సలు అందించే కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. వైఎస్ఆర్సిపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రజల ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యత కల్పించడం జరిగిందన్నారు. ప్రజలకు అవగాహన కల్పించి మందులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ రంజిత, పుష్పకుమారి, రాహుల్, జయేష్, సిబ్బంది కలిసి శిబిరం నిర్వహించారు.

## పట్టణంలో రోజురోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ సమస్య

**పుంగనూరు, మేజర్ న్యూస్:** పుంగనూరు పట్టణంలో నేషనల్ హైవే రోడ్డు విస్తరణ పనులతో రోజురోజుకు ట్రాఫిక్ ఇబ్బందులు పెరుగుతున్నాయి. ఇదే కోవాలో బుధవారం రోడ్డుపై గంటల కొద్ది వాహనాలు నిలిచిపోవడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగి ట్రాఫిక్ పూర్తిగా స్తంభించింది. మదనపల్లి-పుంగనూరు రోడ్డులో గల ఎంపీటీ రోడ్డు, ముడెప్ప సర్కిల్, పాత బస్టాండు, గోకుల్ సర్కిల్లో ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.



## స్కూటర్‌ను ఢీకొన్న కారు
# స్కూటరిస్ట్ మృతి



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** చంద్రగిరి పట్టణ జాతీయ రహదారిలో కారు, స్కూటర్ ను ఢీకొనడంతో ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన బుధవారం జరిగింది. చంద్రగిరి ఆర్ ఎఫ్ రోడ్డుకి చెందిన గంగాధరాచ్చారి (49) వెల్డింగ్ వర్క్ చేసుకుంటే జీవనం సాగిస్తున్నాడు. తన తల్లితో కలిసి తన ద్విచక్ర వాహనంలో చంద్రగిరి నుంచి ఐతేపల్లి సుందరగిరి అయ్యప్ప స్వామి ఆలయానికి పోతుండగా తిరుపతి నుంచి చిత్తూరు వైపునకు వెళుతున్న కారు వేగంగా ఢీకొంది. ఈ ఘటనలో గంగాధరం ఆచారి (49) అక్కడికక్కడే మృతి చెందాడు. ఆయన తల్లికి స్వల్ప గాయాలయ్యాయి. చంద్రగిరి పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తిరపతి మెడికల్ కళాశాలకు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# శ్రీమూలస్థాన ఎల్లమ్మకు పట్టువస్త్రాలు సమర్పించిన సుధారెడ్డి



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** చంద్రగిరి గ్రామ దేవత శ్రీ మూలస్థాన ఎల్లమ్మ సంక్రాంతి మహెూత్సవాలలో భాగంగా కొండచుట్టు ఉత్సవం అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. బుధవారం చిత్తూరు పార్లమెంటరీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధారెడ్డి పట్టువస్త్రాలు సమర్పించారు. పాతపేట నుంచి మంగళవాయిద్యాలు మేళతాళాలు నడుమ శ్రీమూలస్థాన ఎల్లమ్మ ఆలయం చేరుకున్నారు. భారీ ఎత్తున మహిళలు మంగళ హారతులు పట్టారు. ఆలయంలో అర్చకులకు సారె సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు పులివర్తి సుధారెడ్డితో పాటు పార్టీ నేతలు, కార్యకర్తలు భారీగా తరలివచ్చారు. గ్రామాన్ని దుష్ట శక్తుల నుంచి రక్షించి పాడిపంటలతో సంవృద్ధిగా ఉండేలా దీవించాలని అమ్మవారిని వెడుకున్నట్లు ఆమె తెలిపారు.

# ఆధ్యాత్మికత ఉట్టిపడేలా ఆలయ పనులు చేపట్టాలి

**: టీటీడీ చైర్మన్ భూమన ఆదేశం**

**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్**



శ్రీతాతయ్యగుంట గంగమ్మ ఆలయంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఆలయ ఆధునీకరణ పనులు ఆధ్యాత్మికత ఉట్టిపడేలా చేపడుతూ త్వరగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని టీటీడీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి ఆదేశించారు. బుధవారం ఆయన శ్రీతాతయ్యగుంట గంగమ్మ ఆలయానికి విచ్చేసి ఆలయంలో జరుగుతున్న పనులను పరిశీలించారు. ప్రస్తుతం ఆలయంలో చేపడుతున్న పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. చేపడుతున్న పనులపై పలు సూచనలు, సలహాలు అందజేశారు. ఆలయం నిర్మాణంలో నాణ్యతకు లోటు లేకుండా సమగ్రంగా పనులు చేపట్టి అమ్మవారి ఆలయాన్ని భక్తులకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. దీనికి ముందు టీటీడీ చైర్మన్ గంగమ్మ తల్లిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేయర్ డాక్టర్ శిరీష, వైఎస్ఆర్సీపీ నేతలు పాలగిరి ప్రతాప్ రెడ్డి, దొడ్డరెడ్డి సిద్ధారెడ్డి, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# జోరుగా జల్లికట్టు..... జన సంద్రాలుగా మారిన గ్రామాలు

- రంకేసి... కాలు గీరిన కోడిగిత్తలు..
- పలు గ్రామాలలో జల్లికట్టు వేడుకలు
- పలివురికి స్వల్ప గాయాలు





**చంద్రగిరి, మేజర్ న్యూస్:** సంక్రాంతి పండుగ పర్వదినాన కనుమ పండుగ రోజు జల్లికట్టు వేడుకలు కోలాహలంగా జరిపారు. యువకులు పశువులను నిలువరించేదుంకు సహాసించారు. దీంతో యువత కొంత బేజారు పడ్డారు. పశువుల వెంట పరుగులు తీసిన యువకులు పలువురికి స్వల్పంగా గాయపడ్డారు. చంద్రగిరి మండలం మల్లయ్యపల్లి, దొర్నగంబాల, మండపంపల్లి, గంగుడుపల్లి గ్రామాలలో బుధవారం కనుమ పండుగ పురస్కరించుకొని జల్లికట్టు వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. గ్రామ పెద్దలు యువత ఆధ్వర్యంలో పశువులకు వేకువజామున పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామ దేవతకు పూజలు చేసి, వివిధ గ్రామాల నుంచి వచ్చిన పశువులను అందంగా ముస్తాబు చేశారు. పశువుల కోమ్ములకు చెక్కపలకలు, టవళ్ళు కట్టారు. జల్లికట్టు వేడుకలను తిలకించేందుకు పలు పలు గ్రామాల నుంచి మహిళలు, యువకులు, ప్రజలు పెద్ద ఎత్తున హాజరయ్యారు . పశువులను పట్టుకునేందుకు వివిధ గ్రామాల నుంచి వచ్చిన యువత అల్లి వద్ద నిలబడ్డారు. అనంతరం పశువులను గ్రామస్థులు యువకులపై వదిలి పెట్టారు. పశువులను పట్టుకునేందుకు పలువురు ఇతర గ్రామాల నుంచి వచ్చిన యువత పశువులను నిలువరించలేక ఇబ్బందులు పడ్డారు. కొన్ని పశువులను మాత్రం యువకులు నిలువరించి వాటి కొమ్ములకు ఉన్న చెక్కపలకలను, టవర్లను తీసుకుని విజయగర్వంతో పురవీధుల్లో చిందులు వేశారు. ఈ వేడుకల్లో పలువురు యువకులకు గాయాలయ్యాయి. పశువులను నిలువరించేందుకు వచ్చిన యువకులు పశువుల క్రింద పడడంతో స్వల్ప గాయాలు కావడంతో గ్రామస్తులు వారికి ప్రధమ చికిత్స చేయించారు. చంద్రగిరి మండలంలో పలు గ్రామాల్లో ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న ఈ వేడుకల్లో పలువురు గాయాలబారిన పడుతున్నారు. జల్లికట్టు వేడుకల సందర్భంగా యువత నాయకులు అన్నదానం నిర్వహించారు. పశువుల పట్టుకునేందుకు వచ్చిన యువతకు, వివిధ గ్రామాల నుంచి జల్లికట్టు వేడుకలు తిలకించేందుకు వచ్చిన వారికి అన్నదానం ఈ కార్యక్రమంలో గ్రామాలకు చెందిన పలువురు యువత నాయకులు పాల్గొన్నారు.

# 37 వ రోజు అంగన్వాడీలు సమ్మె..మోకాళ్లపై నిరసన

**- చెవిలో పువ్వులు.. కళ్ళకు నల్లగొండతో నిరసన**



**చంద్రగిరి, మేజర్ న్యూస్:** వారికి ఎన్ని కష్టాలు వచ్చాయో ఏమో.. మోకాళ్లపై నిరసన వ్యక్తం చేస్తూ.. మరో ప్రక్క చెవులో పూలు పెట్టుకొని.. కళ్లకు నల్ల గుడ్డ కట్టుకొని తమ సమస్యలు పరిష్కరించాలని అంగన్వాడీలు నిరసన వ్యక్తం చేస్తున్నారు. వారిని చూసేవారు వారికి ఎంత కష్టం వచ్చిందో అని బాధపడుతున్నారు. ప్రజలు బాధపడినప్పటికీ వారిపై సీఎంకు మాత్రం బాధ లేదు. కరుణ అసలే లేదు. 37 రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం మాత్రం వీరి సమస్యలు పరిష్కరించడంలో ఎటువంటి శ్రద్ధ చూపడం లేదు. చర్చల పేర్లతో కాలయాపన చేస్తూ వారిపై ఎస్మా చట్టాన్ని ప్రయోగించింది. ఏస్మా చట్టాన్ని ప్రయోగించినప్పటికీ అదరకుండా ఎటువంటి అంగన్వాడీలు నిరసన ధర్నాలు సమ్మె చేస్తున్నారు. చంద్రగిరిలో అంగన్వాడీ కార్యకర్తలు రోజుకు ఒకరకంగా తమ నిరసన తెలుపుతూ ఆందోళన చేస్తున్నారు. అందులో భాగంగా బుధవారం 37వ రోజు అంగన్వాడీలు మోకాళ్లపై నిరసన తెలుపుతూ చెవిలో పువ్వు పెట్టుకుని నోటికి నల్లగుడ్డ కట్టుకొని తమ నిరసన తెలుపుతున్నారు. ఈ సందర్భంగా ఐఎఫ్టియు అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ప్రియదర్శిని మాట్లాడుతూ, అంగన్వాడీల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి గౌరవ వేతనం కాకుండా కనీస వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు జీవో ప్రకారం గ్రాజువిటీ మంజూరు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. అంగన్వాడీలు తమ సమస్యలు పరిష్కరించే వరకు సమ్మెను విరమించేది లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు ఆయాలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సిమ్స్ కు 10 వీల్ చైర్స్ విరాళం

**తిరుప్పతి కార్పొరేషన్ మేజర్ న్యూస్**



శ్రీవెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థకు 50 వేల రూపాయలు విలువచేసే పది వీల్ చైర్లను ఏఎన్ఎం ఎం సుధారాణి జ్ఞాపకార్థం విరాళంగా ఇచ్చారు. ఈ మేరకు బుధవారం సిమ్స్ డైరెక్టర్ డాక్టర్ ఆర్ వి కుమార్ కి దాత తరపున వారి కుటుంబ సభ్యులు అందజేశారు. దాత సి సత్య కిషోర్ మాట్లాడుతూ స్విమ్స్ న్యూరో సర్జరీ విభాగంలో 30 సంవత్సరాలు సేవలందించి మృతి చెందిన తన భార్య ఎం సుధారాణి జ్ఞాపకార్థం 50,000 విలువచేసే పది వీల్ చైర్లు విరాళంగా ఇచ్చామని చెప్పారు. స్విమ్స్ డైరక్టర్ ఆర్.వి. కుమార్ మాట్లాడుతూ యం.సుధారాణి స్విమ్స్ కు చేసిన సేవలను గుర్తుచేసుకొని కొనియాడారు. విరాళం ఇచ్చిన సి.సత్య కిషోర్ వారి కుటుంబ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ ఈ వీల్ ఛైర్స్ ను పేషెంట్ల సౌకర్యార్థం వినియోగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దాత సుధారాణి కుమారుడు సి.పార్థు, కుమార్తె సి తనూజ పాల్గొన్నారు.

# మంత్రి పెద్దిరెడ్డి కి ఎస్సీ ఎస్టీ బీసీ నేతల అభినందన



**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్**

దేశంలో ఎక్కడా లేనివిధంగా కనివిని ఎరగని రీతిలో అంబేద్కర్ భావజాలంతో నవరత్నాల సృష్టికర్త సీఎం జగన్మోహన్ రెడ్డి చేతుల మీదుగా అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరించడం పట్ల మంత్రి పెద్దిరెడ్డిని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నేతలు అభినందించారు. ఈ మేరకు బుధవారం తిరుపతిలోని మంత్రి స్వగృహంలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని కలిసి అంబేద్కర్ చిత్రపటం అందించి కృతజ్ఞతలు తెలియజేశారు. అభినందించిన వారిలో ఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర ఎస్సీ సెల్ సెక్రటరీ మల్లారపు మధు, క్రిస్టియన్ జేఏసీ చైర్మన్ ఎలమంచిలి ప్రవీణ్ వైసీపీ బీసీ సెల్ సెక్రెటరీ నాగేంద్ర, రాజశేఖర్, ఎద్దల శ్రీనివాసులు పాల్గొన్నారు.

# ఫోటోగ్రాఫర్ జయశేఖర్ కు సన్మానం

**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్**

టీటీడీ ఫోటోగ్రాఫర్ జయ శేఖర్ ఇటీవల తిరుమల తిరుపతి దేవస్థానం చీఫ్ ఫోటోగ్రాఫర్ గా పదోన్నత పొందారు. ఈ మేరకు బుధవారం టిటిడి పరిపాలన భవనంలో తిరుపతి ప్రెస్ ఫోటో జర్నలిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జయ శేఖర్ ను ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుపతి ఫోటో జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు కె.రాధాకృష్ణ, సెక్రటరీ లావణ్య కుమార్, స్టేట్ లీడర్ కె.గిరి బాబు, కమిటీ సభ్యులు సీనియర్ ఫోటోగ్రాఫర్స్ పూర్ణ చంద్ర రావు, రామకృష్ణ, రఫీ, రాధాకృష్ణ, శ్రీనివాసులు సోమ శేఖర్, సన్మానించిన వారిలో ఉన్నారు.



# తెలుగుదేశం పార్టీ అంటే బొజ్జల కుటుంబం బొజ్జల కుటుంబం అంటే తెలుగుదేశం పార్టీ

**- నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి**




**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** జనవరి 19వ తేదీన వెంకటగిరిలో జరుగు నారా చంద్రబాబు నాయుడు రా కదలిరా సభకు సన్నాహక సమావేశం బుధవారం శ్రీకాళహస్తి పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శ్రీకాళహస్తి నియోజకవర్గం టీడీపీ ఇన్చార్జి బొజ్జల సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశంలో మీటింగ్ నియోజకవర్గ అబ్జర్వర్ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, నియోజకవర్గ అబ్సర్వర్ మలిశెట్టి వెంకటేశ్వర్లు ,మండల అబ్జర్వర్లు నియోజకవర్గ క్లస్టర్, యూనిట్, మండల అధ్యక్షులు,ముఖ్య నాయకులకు సూచనలు సలహాలు ఇవ్వండం జరిగింది, సందర్భంగా బొజ్జల సుధీర్ రెడ్డి మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడుకి శ్రీకాళహస్తి అంటే ప్రతేక ప్రేమ అని ఈ 4 సంవత్సరాలు నుండి 3 సార్లు శ్రీకాళహస్తికి వచ్చారని, వేంకటగిరిలో జరుగు రా కదలి రా బహిరంగ సభకి శ్రీకాళహస్తి నుంచి భారీగా తరలి వెళ్లి జయప్రదం చేయగలరని విజ్ఞప్తి చేశారు. కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ శ్రీకాళహస్తితో నాకు ఎంతో అనుబంధం ఉందని బొజ్జల కుటుంబం అంటేనే తెలుగుదేశం పార్టీ అని రాబోయే ఎన్నికలలో రాష్ట్రంలో 57 శాతం ఓట్లతొ 160 సీట్లులో టీడీపీ - జనసేన కూటమి ఏర్పడుతుందని శ్రీకాళహస్తిలో టీడీపీ జెండా ఎగురుతుందని తెలిపారు. మలిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నియోజకవర్గం నుంచి ప్రజలు రా కదలి రా సభకు కదలి రావాలని, శ్రీకాళహస్తిలో బొజ్జల తోనే టీడీపీ జెండా ఎగురుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్, యూనిట్, మండల అధ్యక్షులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవ వేడుకలను విజయవంతం చేయండి

**- జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు**

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్:**
75 వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో విజయవంతం చేయాలని జేసి పి. శ్రీనివాసులు ఆదేశించారు.బుధవారం జిల్లా సచివాలయం లోని జేసి ఛాంబర్ నందు 75వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణకు సంబంధించి డిఆర్ఓ ఎన్.రాజశేఖర్ తో కలసి జేసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జేసి మాట్లాడుతూ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు చిత్తూరు పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్ నందు నిర్వహించడం జరుగుతుందని,కార్యక్రమ పూర్తి పర్యవేక్షణ ఆర్డిఓ చిత్తూరు పర్యవేక్షించాలని, గ్రౌండ్ నందు బందోబస్తు, జెండా వందనం, స్టేజ్ డెకరేషన్ ను, కవాతు ఏర్పాట్లను పోలీస్ శాఖ,సీటింగ్ ఏర్పాట్లను చిత్తూరు తహశీల్దార్, విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమ నిర్వహణ ఏర్పాటును డిఈఓ, అసెట్స్ డిస్ట్రిబ్యూషన్, స్టాల్స్ ఏర్పాట్లను డిఆర్డిఏ పిడి, ప్రథమ చికిత్స కేంద్రం మరియు అత్యవసర వైద్య సేవల ఏర్పాట్లను డి ఎం అండ్ హెచ్ ఓ,పారిశుద్ధ్యం,త్రాగునీరు వసతి ఏర్పాట్లను చిత్తూరు మున్సిపల్ కమిషనర్, స్టాల్స్ నందు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రదర్శనలో భాగంగా డిఆర్డిఏ, హౌసింగ్, వ్యవసాయ శాఖ, ఉద్యాన శాఖ, విభిన్న ప్రతిభావంతులు, ఐసిడిఎస్ సంబంధిత శాఖలు స్టాల్స్ ఏర్పాటు చేయాలని, మీడియా ఏర్పాట్లను, పబ్లిక్ అడ్రెస్ సిస్టమ్ ను సమాచార శాఖ పర్యవేక్షించాలని,సంబంధిత అధికారులు ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా కార్యక్రమం విజయవంతం చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో హౌసింగ్ పిడి పద్మనాభం,చిత్తూరు ఆర్డిఓ చిన్నయ్య, వ్యవసాయ, ఉద్యాన, పట్టు పరిశ్రమల శాఖల అధికారులు మురళి కృష్ణ, మధుసూదన్ రెడ్డి, శోభా రాణి, డి ఎస్ ఓ శంకరన్, డిపిఓ లక్ష్మీ, డిఈఓ విజయేంద్ర రావు, జిల్లా ఫైర్ ఆఫీసర్ పెద్దిరెడ్డి, డిఐఓ డా.రవిరాజు, చిత్తూరు తహశీల్దారు మురళి మోహన్,ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



# శ్రీ కృష్ణదేవరాయలు 533 వ జయంతి ఘన నివాళులు

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్ :**
శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ప్రాంగణంలో సుభతం మండపం వద్ద ఏర్పాటుచేసిన శ్రీకృష్ణదేవరాయ విగ్రహానికి శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు ఆధ్వర్యంలో 533వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం శ్రీకృష్ణదేవరాయ విగ్రహానికి పూలమాలవేసి జయంతి ఉత్సవాలు నిర్వహించారు, ఈ సందర్భంగా శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ శ్రీకృష్ణదేవరాయలు జన్మించి సుమారు 500 సంవత్సరాలు అయింది ఆ యొక్క మహానుభావుడు జన్మించిన తర్వాత శ్రీకాళహస్తి నియోజకవర్గంలో రైతులు కోసం చెరువులను ఏర్పాటు చేశారు రైతులు మూడు కార్లు పంటలు పండే విధంగా సుమారు 80 చెరువు ఏర్పాటు చేశారని తెలియజేశారు. అదేవిధంగా శ్రీకృష్ణదేవరాయ విగ్రహానికి కూడా త్వరలో ఏర్పాటు చేస్తామని తెలిపారు. ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ శ్రీకృష్ణదేవరాయలు 553వ జయంతి సందర్భంగా ఘన నివాళు లర్పించినందుకు శ్రీకాళహస్తి శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి శ్రీకాళహస్తి కాపు సోదరులందరికీ కూడా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. శ్రీకృష్ణదేవరాయలుని



సుమారు ఐదు సంవత్సరాలుగా స్మరించుకుంటున్నాము అంటే శ్రీకృష్ణదేవరాయలు విలువలతో కూడిన వ్యక్తి. ఈ విధంగా తన జీవితం దేశం కోసం అర్పించినాడు అని గుర్తు చేసుకోవాలని తెలిపారు. వ్యక్తులకి మరణం వంద సంవత్సరాలు అయితే మరణించినా కూడా సుమారు నాలుగు వందలు సంవత్సరాల తర్వాత కూడా ఆ వ్యక్తి గురించి ఆలోచించడం ఆ యొక్క వ్యక్తి ఆశయాలు గురించి ఆ యొక్క వ్యక్తి విజయాలు గురించి. మనం స్మరించుకుంటున్నావు అంటే అలాంటి మహనీయుడికి నివాళులర్పించడం మనమందరం కూడా అదృష్టంగా భావించాలని తెలియజేశారు. శ్రీకాళహస్తికి రాజసానికి చిహ్నంగా ఉండే రాజగోపురంనీ నిర్మించడం రాయల్ వారి మండపాన్ని కూడా నిర్మించడం విజయానికి చిహ్నంగా భావిస్తారు. అదేవిధంగా రాజగోపురం కూలిపోయినప్పుడు అక్కడే ఉన్న శ్రీకృష్ణదేవరాయ విగ్రహానికి ఎటువంటి దెబ్బతినకుండా ఉందంటే కృష్ణదేవరాయలు శక్తి సామర్థ్యాలు తెలుసుకోవాలి. ఆ యొక్క మహనీయుడు నూతన విగ్రహాన్ని కూడా సిద్ధంగా ఉందని తెలిపారు. శ్రీకృష్ణదేవరాయలు విగ్రహాన్ని నవయుగ కన్స్ట్రక్షన్స్ వారు మనకు అందిస్తున్నారని తెలియజేశారు. సుమారు 580 కేజీల కంస విగ్రహాన్ని మనకు అందిస్తున్నారని తెలియజేశారు. అతి తొందరలోనే మంచి ముహూర్తం చూసుకుని శ్రీకృష్ణదేవరాయలు కంస విగ్రహాన్ని రాజగోపురానికి ముందర శ్రీకృష్ణదేవరాయలు కంస విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నామని తెలియజేశారు. మాజీ టెస్ట్ బోర్డ్ చైర్మన్ కోలా ఆనంద్ మాట్లాడుతూ శ్రీకృష్ణదేవరాయ జయంతిని పుష్కరించుకుని దేవస్థానం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన శ్రీకృష్ణదేవరాయ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నిర్వహించారు సంతోషంగా ఉందని తెలియజేశారు. అదేవిధంగా శ్రీకృష్ణదేవరాయ విగ్రహానికి ఏర్పాటుచే కార్యక్రమంలో అందరూ కలిసి పాల్గొనే విధంగా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి కాపు సంఘం నాయకులు పూల కృష్ణమూర్తి, ఉప్పు కిష్టయ్య, మందల సుబ్రహ్మణ్యం, కొట్టే సత్యం, మందల బాలాజీ, పగడాల రాజు, పత్తి మణి, మున్న రాయల్, జయశ్యామ్ రాయల్, చింతామణి పాండు,సెన్నీరు కుప్పం శేఖర్, గణేష్, కంఠఉదయ్ కుమార్, అమర్నాథ్, కొట్టే నరేష్, తీగల భాను, మైనంపాటి మస్తాన్, సూరా సురేష్, ముత్యాల వెంకట కృష్ణ, గంగాధర్, కృష్ణ, జలగం కిషోర్, అంజూరు కృష్ణ, తేజు, బుగ్గ హరి, అంజూరు వెంకటేష్, తులసి రామ్,మత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత మెగా వైద్యశిబిరము

**చౌడేపల్లి(మేజర్ న్యూస్)**
చౌడేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వవిద్యార్థులు 1988-89 వ సంవత్సరం కుప్పం పి.ఈ.ఎస్ ఆసుపత్రి వారి ఆద్వర్యం లో ఆదివారం 21-01-2024 న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణం లో ఉదయం 9 గం.లనుండి మద్యాహ్నం 1 గం.వరకు ఈ శిభిరము నందు బి.పి,చెక్కర,గుండె సమస్యలు, థైరాయిడ్,కడుపు నొప్పి,వరిబీజము, అపెండిక్స్,మొలలు, హెర్నియా, నరముల గడ్డలు,కిడ్నీ వ్యాధులు, శరీరం పై అన్ని రకాల గడ్డలు,ప్రేగు సంబందిత వ్యాధులు,మూత్రకోశ వ్యాధులు,చిన్న పిల్లలకు సంబందించి,కంటిచూపుకు సంబందించిన వైద్య సేవలు అందించబడునని నిర్వాహకులు తెలియజేశారు.

# మాన్యం భూములలో క్రయ, విక్రయాలు జరపరాదు

**-గ్రూప్ ఆఫ్ టెంపుల్స్ ఈ.ఓ**



**చౌడేపల్లి, మేజర్ న్యూస్:** చౌడేపల్లి పట్టణం నందు బస్టాండ్‌లో,ఆర్టిసి బస్టాండ్ సమీపంలో గల దేవాదాయ శాఖకు సంబందించిన శ్రీ వేణుగోపాల స్వామి దేవస్థానం చౌడేపల్లి సర్వే నెంబర్ 180/8ఎ నందు 3.94 సెంట్లు,శ్రీకాశీవిశ్వేశ్వర స్వామి దేవస్థానం గోసల కురప్పల్లి గ్రామం,చౌడేపల్లి మండలం,నందు సర్వే నెంబర్ 178/1 లో 0.10 సెంట్లు, 178/2లో 0.21 సెంట్లు,179/3 లో 0.05 సెంట్లు,179/3 లో 0.19 సెంట్లు,180/2 లో 1.59 సెంట్లు భూములలో ఎటువంటి క్రయ విక్రయాలు చేయకూడదని గ్రూప్ ఆఫ్ టెంపుల్స్ కార్యనిర్వహణ అధికారి కమలాకర్ రావు బుధవారం దేవాదాయ మాన్యం భూములను పరిశీలించి, సూచిక బోర్డులు ఏర్పాటు చేశారు. అంతే కాకుండా ఈ విషయం పైన మా నేటిదినపత్రిక సూర్య ప్రతినిధి ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న భవనముల పరిస్థితి ఏమిటి?,పూర్తిగా నిర్మించిన వాటి పరిస్థితి ఏమిటని అడుగగా దానికి స్పందించిన గ్రూప్ ఆఫ్ టెంపుల్స్ ఈ.ఓ కమలాకర్ రావు మాట్లాడుతూ ఎవరెవరైతే దుకాణాలు,ఇంటి నిర్మాణాలు చేశారో వాటిని కొలతలతో సహా కొలిచి వాటికి దేవస్థానం తరపున అద్దె వసూలు చేస్తామని,ప్రస్తుతం నిర్మాణం లో ఉన్నవాటిని నిలుపుదల చేశామని అలా కాకుండా శ్రీవేణుగోపాల స్వామి దేవస్థానము భూములు,శ్రీ కాశీవిశ్వేశ్వర స్వామి దేవస్థానము భూములలో ఎటువంటి ఆక్రమణ జరిగినా,క్రయవిక్రయాలు జరిగినా అట్లు జరిపిన వారిపైన దేవాదాయ శాఖ వారు కఠిన చర్యలు తీసుకోబడునని ఆయన అన్నారు.

# ఇంటింటికి మీ బొజ్జల

**- బొజ్జల రిషితా రెడ్డికి మంగళ హారతులు, పూల వర్షంతో వంద మంది మహిళలు స్వాగతం**



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం 28 వ వార్డు మిట్ట కండ్రిగ, హౌసింగ్ బోర్డు, బృందమ్మ కాలనీ, పట్టణ అధ్యక్షులు విజయ్ కుమార్,క్లస్టర్ ఇంచార్జి కంఠా రమేష్, యూనిట్ ఇంచార్జి ప్రకాష్ నాయుడు, సత్రవాడ ప్రవీణ్,భాస్కర్ గౌడ్, గంగిరెడ్డి, ఆనంద్, మురగయ్య, రవి కుమార్ ఆధ్వర్యంలో ఇంటింటికి మీ బొజ్జల కార్యక్రమంలో భాగంగా శ్రీకాళహస్తి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషిత రెడ్డి ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. వచ్చే ఎన్నికలల్లో తెలుగుదేశం పార్టీని ఆదరించాలని, బొజ్జల సుధీర్ రెడ్డికి మద్దతు ఇవ్వాలని, ప్రతి ఇంటికి వెళ్లి అభ్యర్థించారు. బొజ్జల సుధీర్ రెడ్డి కుటుంబ సభ్యులు ఇంటింటి ప్రచారానికి శ్రీకాళహస్తి 28వ వార్డు ప్రజలు నుంచి మంచి స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నరు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ
దర్శకులు. ప్రచురితమయ్యే ప్రతి కథనం,
రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా
దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి
ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత
హస్తాలతో వేడుకుంటున్నాం.. మరింత
సమాచారం అందించాల్సిన వారు
ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
కె. సురేష్ బాబు, ఫోన్ నెంబర్: 94416 65773
ఎన్. లక్ష్మీనారాయణ ఫోన్ నెంబర్: 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింద మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన, యువకులు
విలేకరులుగా కావలెను.
సత్యవేడు, నాగలాపురం, పిచ్చాటూరు,
నారాయణవనం, కెవిబి పురం

# కేంద్ర ప్రభుత్వ నిధులను గ్రామపంచాయతీలకు ఇప్పించండి..

### కేంద్ర మంత్రిని కలిసి విన్నవించిన సింగంశెట్టి సుబ్బరామయ్య



తిరుపతి, మేజర్ న్యూస్ :

కేంద్ర ప్రభుత్వం ఇటీవల రాష్ట్రంలోని గ్రామపంచాయతీలకు 985 కోట్ల రూపాయలు నిధులను విడుదల చేసిందని ఆ నిధులను రాష్ట్ర ప్రభుత్వము దారి మళ్లించే ప్రయత్నం చేస్తోందని రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ ఉపాధ్యక్షులు సింగంశెట్టి సుబ్బరామయ్య ఆరోపించారు.బుధవారం రాత్రి అలిపిరి వద్ద కేంద్ర పంచాయతి రాజ్ శాఖ మంత్రి కపిల్ మోరేశ్వర్ పాటిల్ ను రాష్ట్ర పంచాయతీరాజ్ చంబరు ఉపాధ్యక్షులు సింగంశెట్టి సుబ్బరామయ్య మర్యాదపూర్వ కలిసి శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో పంచాయతీరాజ్, సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పిటిసిలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఆయనకు విన్నవించారు. కేంద్ర ప్రభుత్వ నిధులను జమ చేసేంతవరకు రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ సర్పంచుల సంఘం ఆధ్వర్యంలో పోరాటాన్ని ఆపే ప్రసక్తి లేదని రాష్ట్ర ప్రభుత్వాన్ని సింగంశెట్టి సుబ్బరామయ్య హెచ్చరించారు.

# పేకాట స్థావరంపై పోలీసులు దాడి

తిరుపతి క్రైమ్ మేజర్ న్యూస్

జీవకోన పరిధిలోని ఎస్ ఎల్ వి నగర్ లోని ఓ ఇంటిలో రహస్యంగా పేకాట నిర్వహిస్తున్న స్థావరంపై అలిపిరి పోలీసులు మెరుపు దాడి చేసి నలుగురు వ్యక్తులను అరెస్టు చేసి వారి నుంచి 20 నగదు స్వాధీనం చేసుకున్నారు. ఎస్ఐ రాజశేఖర్ అందించిన వివరాల మేరకు జీవకోనలో ఇంటిలో రహస్యంగా పేకాట ఆడుతున్నట్లు సమాచారం అందింది అన్నారు. సమాచారం అందుకున్న అలిపిరిఎస్ఐ రాజశేఖర్ తన సిబ్బందితో కలిసి ఆ ఇంటి పై మెరుపు దాడి చేశారు. ఇందులో నలుగురు వ్యక్తులు అరెస్టు చేసి 20,000 నగదు స్వాధీనం చేసుకొని గేమింగ్ యాక్ట్ కింద నమోదు చేసినట్లు తెలిపారు.